


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 125 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తాడేపల్లిగూడెం మంగళవారం 17 మార్చి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 125 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM TUE 17 MARCH 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur



## ఏమిటీ అర్ధరాత్రి బదిలీలు...?

### కేంద్ర ఎన్నికల సంఘంపై మమత ఆగ్రహం

- బెంగాల్‌లో కీలక అధికారులను బదిలీ చేసిన ఈసీ
- ఈసీ నిర్ణయంపై సీఎం మమతా బెనర్జీ తీవ్ర ఆగ్రహం
- బీజేపీకి అనుకూలంగా ఈసీ ఏకపక్షంగా వ్యవహరిస్తోందని ఆరోపణ
- ఎన్ని మార్పులు చేసినా బెంగాల్‌లో ప్రభుత్వం మారదని స్పష్టం
- తన ఇంటిపై కూడా దాడి జరిగే అవకాశం ఉందని మమత వ్యాఖ్య

- మిగతా2లో

## రామాయపట్నం నుంచి కడపకు రైల్వే లైన్..

### కేంద్రం ఓకే చెప్పిందన్న సీఎం చంద్రబాబు

- రాష్టంలో పోర్టుల ప్రగతిపై చంద్రబాబు సమీక్ష
- రాష్ట్రాన్ని ఈస్ట్-వెస్ట్ కార్గో కారిడార్‌గా అభివృద్ధి చేయాలని సీఎం ఆదేశం
- మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టుల పనులు వేగవంతం చేయాలని సూచన
- 2026 డిసెంబర్ నాటికి మచిలీపట్నం, రామాయపట్నం పోర్టుల పూర్తికి లక్ష్యం
- ప్రతి 50 కిలోమీటర్లకు పోర్టు, ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు దిశగా ప్రణాళికలు



- మిగతా2లో

## బీహార్‌లో ఐదు రాజ్యసభ స్థానాలను క్లీన్ స్వీప్ చేసిన ఎన్డీయే

- బీహార్‌లోని ఐదు రాజ్యసభ స్థానాలను గెలుచుకున్న ఎన్డీయే
- సీఎం నితీశ్ కుమార్ సహా ఐదుగురు అధికార కూటమి అభ్యర్థులు విజయం
- ఓటింగ్‌కు దూరంగా ఉన్న నలుగురు ప్రతిపక్ష ఎమ్మెల్యేలు
- తమ ఎమ్మెల్యేలను బీజేపీ గృహనిర్బంధం చేసిందని కాంగ్రెస్ ఆరోపణ
- ఎన్డీయే విజయానికి దోహదపడిన అసెంబ్లీలో సంఖ్యాబలం



పెన్ పవర్ డెస్క్:బీహార్‌లో జరిగిన ఐదు రాజ్యసభ స్థానాల ఎన్నికల్లో ఎన్డీయే కూటమి క్లీన్‌స్వీప్ చేసింది. ఐదు స్థానాల్లోనూ తమ అభ్యర్థులను గెలిపించుకుని ప్రతిపక్ష 'మహాగఠ్‌బంధన్'కు గట్టి షాక్ ఇచ్చింది. ఈ విజయంతో ఎన్డీయే కూటమి తమ సంఖ్యాబ లాన్ని మరోసారి నిరూపించుకుంది. ఎన్డీయే తరపున ముఖ్యమంత్రి, జేడీయూ జాతీయ అధ్యక్షుడు నితీశ్ కుమార్, బీజేపీ నేత నితిన్ నబిన్, కేంద్ర మంత్రి రామ్‌నాథ్ ఠాకూర్, రాష్ట్రీయ లోక్ మోర్చా

- మిగతా2లో



## పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలి

- నియోజకవర్గ పరిశీలకులతో సజ్జల సమావేశం
- వైసీపీ సంక్షేమ పథకాలను ప్రజలకు గుర్తు చేయాలని సూచన
- కూటమి వైఫల్యాలను ఎండగట్టాలని పిలుపు

పెన్ పవర్ డెస్క్:గత 15 ఏళ్లుగా వైసీపీ ప్రజల పక్షాన నిలబడిందని, ఇప్పుడు 16వ ఏడాదిలోకి అడుగుపెట్టిన తరుణంలో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జగన్ హయాంలో జరిగిన సంక్షేమ పథకాలను ప్రజలకు మరోసారి గుర్తు చేయాలని, అదే సమయంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ పరిశీలకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని అన్నారు.ముఖ్యంగా టీడీపీ సాగిస్తున్న తప్పుడు ప్రచారాలను వాస్తవాలతో తిప్పికొట్టాలని

- మిగతా2లో

# జిల్లాలో జోరుగా సాగుతున్న నకిలీ వస్తువులు విక్రయాలు

- ప్రముఖ బ్రాండ్ల పేర్లు మాదిరిగా నకిలీ వస్తువులు
- నిత్యావసర వస్తువుల నుండి ఎలక్ట్రానిక్ వస్తువుల వరకు అన్నీ నకిలీలే
- వారపు సంతలలో గిరిజనులకు అంటకడుతున్న వ్యాపారులు
- చిరు వ్యాపారులకు అధిక లాభాల ఆశచూపి అమ్మకాలు జరుగుతున్న వైనం
- నామ మాత్రపు తనిఖీలు కారణంగానే నకిలీ వస్తువుల విక్రయాలకు కారణం





స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, పార్వతీపురం. మార్చి 16 :పార్వతీపురం మన్యం జిల్లాలో నకిలీ వస్తువుల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. నిత్యావసర సరుకులలో ప్రముఖ బ్రాండెడ్ వస్తువుల పేరుతో నకిలీ ఉత్పత్తులు తయారు చేసి జిల్లాలోని చిరు వ్యాపారుల ద్వారా విక్రయాలు సాగుతున్నాయి. ప్రముఖ కంపెనీల పేర్ల మాదిరి గానే నకిలీ వస్తువుల పేర్లు చిన్న అక్షరం మార్పుతో అచ్చంగా అసలైన వస్తువుల పేర్లు లాగా ఉండటంతో అమాయకులైన గిరిజనులు, పల్లెటూరి కూలీలు ఈ నకిలీ వస్తువులను ఒరిజినల్ వస్తువులనుకుని కొనుక్కుంటూ మోసానికి గురౌతున్నారు. ఆహార పదార్థాల మొదలుకొని విత్తనాలు, మందులు, మరియు ఎలక్ట్రానిక్ వస్తువుల వరకు అన్ని రంగాల్లోనూ ఈ కల్తీ మాఫియా జిల్లాలో విస్తరించింది. నిత్యం వినియోగించే ప్రముఖ కంపెనీలకు చెందిన టీ పౌడర్, కాఫీ, డిటెర్జెంట్ సబ్బులు, డిటర్జెంట్ పౌడర్, స్నానపు సబ్బులు, వంటివి నకిలీ వస్తువులు

- మిగతా2లో



## హార్ముజ్‌ను రక్షించడానికి వస్తాం కానీ..

### డొనాల్డ్ ట్రంప్‌కు చైనా షరతు

- హార్ముజ్ జలసంధిని సురక్షితంగా ఉంచేందుకు కలిసి రావాలన్న ట్రంప్
- పశ్చిమాసియాలో సైనిక కార్యకలాపాలను నిలిపివేయాలని చైనా షరతు
- ఉద్రిక్తతలు పెరగకుండా చర్యలు తీసుకోవాలని అమెరికాకు సూచన

పెన్ పవర్ డెస్క్:హార్ముజ్ జలసంధిని సురక్షితంగా ఉంచేందుకు ప్రపంచ దేశాలు కలిసి రావాలని అమెరికా అధ్య క్షుడు డొనాల్డ్ ట్రంప్ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. హార్ముజ్ ప్రభావంతో ఇబ్బందిపడుతున్న చైనా సహా వివిధ దేశాలు ముందుకు రావాలని ఆయన సూచించారు. ట్రంప్ విజ్ఞప్తిపై స్పందించిన

- మిగతా2లో

## పొట్టి శ్రీరాములు విగ్రహంపై వైసీపీ విమర్శలు దుర్మార్గం



- అమరావతిలో పొట్టిశ్రీరాములు విగ్రహంపై వైసీపీ విమర్శలను ఖండించిన మంత్రి నిమ్మల
- జగన్ ఐదేళ్ల పాలనలో ఆర్యవైశ్యులు తీవ్రంగా నష్టపోయారని ఆరోపణ
- లూటీలకు అలవాటుపడిన వైసీపీ నేతలకు త్యాగాల విలువ తెలియడం లేదని కామెంట్
- రూ.14 లక్షల కోట్ల అప్పు చేసి రాష్ట్రాన్ని జగన్ నాశనం చేశారని విమర్శ
- వెంటిలేటర్‌పై ఉన్న ఆర్థిక వ్యవస్థను ఐసీయూలోకి తీసుకొచ్చామని వ్యాఖ్య

- మిగతా2లో



## హైదరాబాద్‌లో వర్షం.. ఒక్కసారిగా మారిపోయిన వాతావరణం

- ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం
- మాదాపూర్, గచ్చిబౌలి, జూబ్లీహిల్స్ సహా పలు ప్రాంతాల్లో వర్షం
- నగరంలో పలుచోట్ల భారీగా ట్రాఫిక్ జామ్

- మిగతా2లో

## గుండెపోటు కథ ఆమె సృష్టే..

### వివేకా కేసులో సునీతపై అవినాశ్ రెడ్డి సంచలన ఆరోపణలు

- వివేకా హత్య కేసులో సునీతపై ఎదురుదాడికి దిగిన అవినాశ్ రెడ్డి
- గుండెపోటు థియరీని సృష్టించిందే సునీత అని ఆరోపణ
- క్రైమ్ సీన్‌లో దొరికిన లేఖను ఉద్దేశపూర్వకంగా దాచిపెట్టారని విమర్శ
- ఆస్తి తగాదాలు, డాక్యుమెంట్ల దొంగతనం కోణంలో విచారణ జరపాలని డిమాండ్
- చంద్రబాబుకు లబ్ధి చేకూర్చేందుకే కేసును సాగదీస్తున్నారని ఆక్షేపణ



పెన్ పవర్ డెస్క్:మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి, వివేకా కుమార్తె డాక్టర్ సునీతా రెడ్డిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. చంద్రబాబుపై వస్తున్న వ్యతిరేకత నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే సునీత ప్రెస్ మీట్లు పెడుతున్నారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. ఈ కేసులో అసలు విచారించాల్సిన కీలక అంశాలను పక్కనపెట్టి, కేవలం రాజకీయ లబ్ధి కోసమే విచారణను తప్పుదోవ పట్టిస్తున్నారని దుయ్యబట్టారు. సోమవారం

- మిగతా2లో

## ఇజ్రాయెల్ దాడులతో దద్దరిల్లిన ఇరాన్... అధ్యక్షుడు వాడే విమానం పేల్చివేత

- ఇరాన్ అగ్రనేతలు వాడే విమానాన్ని ధ్వంసం చేశామన్న ఇజ్రాయెల్
- టెహ్రాన్‌లోని మెహ్రాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఈ దాడి జరిగినట్లు ప్రకటన
- ఈ దాడితో ఇరాన్, దాని మిత్రపక్షాల మధ్య సమన్వయం దెబ్బతింటుందన్న ఐడీఎఫ్
- టెహ్రాన్, షిరాజ్, తబ్రిజ్ నగరాల్లోనూ దాడులు జరిపినట్లు వెల్లడి
- హార్ముజ్ జలసంధి విషయంలో సాయం చేయాలని నాటోపై ట్రంప్ ఒత్తిడి

పెన్ పవర్ డెస్క్:ఇరాన్‌పై ఇజ్రాయెల్ మరోసారి విరుచుకుప డింది. టెహ్రాన్‌లోని మెహ్రాబాద్ విమానాశ్ర యంలో ఇరాన్ అగ్ర నాయకత్వం ఉపయోగించే ఒక కీలక విమానాన్ని ధ్వంసం, పలు సైనిక స్థావరాలను చేసినట్లు సోమవారం ప్రకటించింది. ఈ దాడితో ఇరాన్, దాని మిత్రపక్షాల మధ్య సమన్వయం దెబ్బతింటుందని ఇజ్రాయెల్ సైన్యం (ఐడీఎఫ్) పేర్కొంది. ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని పరిమితం చేయడమే లక్ష్యంగా ఈ దాడి జరిపినట్లు తెలిపింది.

- మిగతా2లో



## ఎడిటర్ వ్యూ

# లైన్ క్లియర్

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో నారా లోకేశ్ ఒకరకంగా భావి నేతగా అవతరిస్తున్నారు. నారా లోకేశ్ విభిన్నశైలిని చూసిన వారికి ఎవరికైనా త్వరలోనే ఆయన కీలక పదవి అధిష్టించే అవకాశముందని అంచనా వేస్తారు. ఎవరైనా అధికారంలో ఉన్నప్పుడు సమస్యలను ఎత్తి చూపేవారిని శత్రువులుగా చూస్తారు. వైసీపీ హాయంలో సమస్యలు చెప్పిన వాళ్లపై టీడీపీ ముద్ర వేసి వేధించారు. కానీ ఇక్కడ నారా లోకేశ్ మార్పు చూపిస్తున్నారు. సమస్యలను ప్రస్తావించడాన్ని ఓ సానుకూల విషయంగా చూసి వాటిని పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ కోణంలో మన్యంలో సమస్యలపై జాతీయ మీడియా కథనాలు వచ్చినా.. గుంటూరులో డ్రైనేజీ సమస్య గురించి ఓ మహిళ చెప్పినా... ఉద్దేశపూర్వకంగా చేశారని తెలిసినా.. మధ్యాహ్నభోజనం అంశంపై ఓ వీడియోలో విద్యార్థుల ఆగ్రహం గురించి తెలిసినా..ఆయన చాలా పాజిటివ్ గా స్పందించారు. సమస్యల పరిష్కారం కోసం అప్పటికప్పుడు చర్యలు తీసుకున్నారు.

**వైఫల్యాలను ఎత్తి చూపినా...**

సాధారణంగా అధికారంలో ఉన్నవారు తమ వైఫల్యాలను ఎత్తిచూపే వారిని రాజకీయ శత్రువులుగా చూస్తుంటారు. కానీ, ఇప్పుడు నారా లోకేశ్ దానికి విభిన్నంగా వ్యవహరిస్తున్నారు.. తన వద్దకు వచ్చే విమర్శలను, సోషల్ మీడియాలో వచ్చే ఫిర్యాదులను ఆయన ఒక ఫీడ్‌బ్యాక్ గా స్వీకరిస్తున్నారు. సమస్య ఎక్కడ ఉన్నా, అది ఎవరు చెప్పినా.. దాని వెనుక రాజకీయం ఉందా లేదా అని చూడకుండా పరిష్కారం వైపే అడుగులు వేస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా దేవునిచెరువు పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యత సరిగ్గా లేదని విద్యార్థులు ఆహారాన్ని చెత్తబుట్టలో పోస్తున్న వీడియో వైరల్ అయ్యింది. దీనిపై లోకేష్ స్పందించిన తీరు అందరినీ ఆశ్చర్యపరిచింది. సాధారణంగా ఇలాంటి ఘటనలు జరిగితే సమర్థించుకోవడానికి ప్రయత్నిస్తారు, కానీ లోకేష్ మాత్రం నిస్సంకోచంగా క్షమాపణలు చెప్పారు. బిడ్డలకు నాణ్యమైన ఆహారం అందకపోవడం నా బాధ్యతారాహిత్యం అని పేర్కొంటూ వెంటనే సంబంధిత ఏజెన్సీని తొలగించి, హెడ్ మాస్టర్‌ను సస్పెండ్ చేయించారు. ఒక మంత్రి స్థాయి వ్యక్తి బహిరంగంగా క్షమాపణలు చెప్పడం రాజకీయాల్లో అత్యంత అరుదైన విషయమని కూడా అంటున్నారు.

**కూటమి పార్టీల మధ్య...**

నారా లోకేశ్ విషయంలో కూటమి పార్టీల మధ్య కూడా భిన్నాభిప్రాయాలు ఏమీ లేనట్లే కనిపిస్తుంది. నారా లోకేశ్ పర్యవేక్షణలోనే పరిపాలన నడుస్తుందని మిత్రపక్షాలైన జనసేన, బీజేపీలకు తెలుసు. కానీ వారు మాత్రం దానిని పాజిటివ్ గానే తీసుకుంటున్నారు. ఎటూ జరిగేది అదేనని, అత్యధిక స్థానాలతో అధికారంలో ఉన్న టీడీపీలో నాయకత్వ బాధ్యతను ఎవరికి అప్పగించాలన్నది ఆ పార్టీ నేతల ఇష్టమన్న అభిప్రాయానికి వచ్చేసినట్లు కనిపిస్తుంది. లోకేష్ అనుసరిస్తున్న ఈ సరికొత్త పంథాను జనసేన నాయకుడు, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు కూడా మనస్ఫూర్తిగా ప్రశంసించారు. విమర్శలను స్వీకరించి, వాటిని పరిష్కరించే విషయంలో నారా లోకేశ్ చూపిస్తున్న పరిణతి రాజకీయాల్లో గొప్ప మార్పుకు సంకేతమని ఆయన పేర్కొన్నారు. మొత్తం మీద నారా లోకేశ్ అందరి అనుమతితోనే త్వరలోనే కీలక పదవి చేపట్టే అవకాశాలను ఎవరూ కొట్టిపారేయలేకపోతున్నారు.

## పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలి

- మొదటి పేజి తరువాయి

సజ్జల చెప్పారు. బూత్ స్థాయి నుంచి పార్టీ నిర్మాణాన్ని పటిష్ఠం చేయాలని దిశానిర్దేశం చేశారు. ఓటర్ల జాబితా సవరణ విషయంలో కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు.

## హార్ముజ్‌ను రక్షించడానికి వస్తాం కానీ.. డొనాల్డ్ ట్రంప్‌కు చైనా షరతు

- మొదటి పేజి తరువాయి

చైనా ఒక షరతు విధించింది. ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా దెబ్బతిన్న హార్ముజ్‌ను సురక్షితంగా ఉంచేందుకు, ఇంధన రవాణాను క్రమబద్ధీకరించేందుకు తాము ముందుకు వస్తామని, కానీ అంతకంటే ముందు పశ్చిమాసియాలో సైనిక కార్యకలాపాలను వెంటనే నిలిపివేయాలని అమెరికాకు చైనా షరతు విధించింది. ఈ ఘర్షణల వల్ల అంతర్జాతీయ ఇంధన ప్రవాహం, శాంతి, ప్రపంచ స్థిరత్వం దెబ్బతిన్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి లిన్ జియాన్ మాట్లాడుతూ, ఉద్రిక్తతలు మరింత పెరగకుండా చర్యలు తీసుకోవాలని అమెరికాకు సూచించారు. ఘర్షణలు ఆగితేనే ప్రాంతీయ స్థిరత్వం సాధించగలమని పేర్కొన్నారు. ఈ నెల చివరలో ట్రంప్ బీజింగ్ పర్యటనపై అమెరికాతో చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించారు. హార్ముజ్ ప్రాంతం మీదుగా అధిక ప్రయోజనాలు పొందుతున్న దేశం చైనాయేనని ట్రంప్ నిన్న వ్యాఖ్యానించారు. ఆ జలసంధిని రక్షించడానికి కలిసి రావాలని పిలుపునిచ్చారు. చైనా నుంచి వచ్చే సమాధానాన్ని బట్టి తన బీజింగ్ పర్యటనపై నిర్ణయం ఉంటుందని అన్నారు. కాగా, ట్రంప్ పిలుపును జపాన్, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా సహా పలు దేశాలు పట్టించుకోలేదు.

## బీహార్‌లో ఐదు రాజ్యసభ స్థానాలను క్లీన్ స్వీప్ చేసిన ఎన్డీయే

- మొదటి పేజి తరువాయి

చీఫ్ ఉపేంద్ర కుష్వాహా, బీజేపీ అభ్యర్థి శివేష్ రామ్ బరిలో నిలిచి విజయం సాధించారు. సోమవారం బిహార్ శాసనసభలో జరిగిన పోలింగ్‌లో ఎన్డీయే పక్షాన 202 మంది ఎమ్మెల్యేలు ఓటు వేయగా, మహాగర్‌బంధన్ నుంచి కేవలం 37 మంది ఎమ్మెల్యేలు మాత్రమే పాల్గొన్నారు. మరోవైపు, ప్రతిపక్షాలకు చెందిన నలుగురు ఎమ్మెల్యేలు ఓటింగ్‌కు గైర్హాజరు కావడం చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్‌కు చెందిన మనోజ్ బిస్వాస్, సురేంద్ర కుష్వాహా, మనోహర్ ప్రసాద్ సింగ్, ఆర్జేడీ ఎమ్మెల్యే ఫైసల్ రెహ్మాన్ ఓటింగ్‌లో పాల్గొనలేదు. తమ ముగ్గురు ఎమ్మెల్యేలను బీజేపీ అపహరించి గృహ నిర్బంధంలో పెట్టిందని బిహార్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేశ్ రామ్ తీవ్ర ఆరోపణలు చేశారు. సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం కాగా, మొదటి ప్రాధాన్యత ఓట్లతో నితీశ్ కుమార్, నితిన్ నబిన్, రామ్‌నాథ్ ఠాకూర్, ఉపేంద్ర కుష్వాహా గెలిచారు. రెండో ప్రాధాన్యత ఓట్లతో శివేష్ రామ్ విజయం సాధించారు. మహాగర్‌బంధన్ అభ్యర్థి ఏ.డి. సింగ్‌కు 38 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఈ విజయంపై ఉప ముఖ్యమంత్రి విజయ్ కుమార్ సిన్హా స్పందిస్తూ.. సొంత ఎమ్మెల్యేలే ఓటు వేయని దుస్థితిలో ఆర్జేడీ, కాంగ్రెస్ ఉన్నాయని విమర్శించారు. ది

## ఇజ్రాయెల్ దాడులతో దద్దరిల్లిన ఇరాన్... అధ్యక్షుడు వాడే విమానం పేల్చివేత

- మొదటి పేజి తరువాయి

ఐడీఎఫ్ ప్రకటన ప్రకారం, ధ్వంసమైన విమానం ఎయిర్‌బస్ ఏ340. దీనిని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, గతంలో సుప్రీం లీడర్ అలీ ఖమేనీ వంటి అగ్ర నాయకులు దేశీయ, అంతర్జాతీయ ప్రయాణాల కోసం ఉపయోగించేవారు. టెహ్రాన్‌లోని ఈ విమానాశ్రయంలో దేశీయ విమానాలతో పాటు ఇరాన్ వైమానిక దళానికి చెందిన సైనిక స్థావరాలు కూడా ఉన్నాయి. ఇదే సమయంలో టెహ్రాన్, షిరాజ్, తబ్రిజ్ వంటి ఇతర నగరాల్లోని మౌలిక సదుపాయాలపై కూడా దాడులు జరిపినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. మరోవైపు, హార్ముజ్ జలసంధిని తెరిచి ఉంచే విషయంలో అమెరికాకు మిత్రదేశాలు సాయం చేయకపోతే నాటో భవిష్యత్తు 'చాలా దారుణంగా' ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఫైనాన్షియల్ టైమ్స్ కథనం ప్రకారం, ఆదివారం ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. హార్ముజ్ జలసంధి ద్వారా యూరప్ దేశాలు ఎక్కువగా లబ్ధి పొందుతున్నాయని, కాబట్టి అక్కడి భద్రతకు వాళ్లు కూడా బాధ్యత వహించాలని ట్రంప్ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ విషయంలో అమెరికా గతంలో యూరప్‌కు సాయం చేసిందని, ఇప్పుడు వారు తమకు సాయం చేయాల్సిన సమయం వచ్చిందని ఆయన వాదించారు.

# జిల్లాలో జోరుగా సాగుతున్న నకిలీ వస్తువులు విక్రయాలు

- మొదటి పేజి తరువాయి

మార్కెట్లలో అధికంగా చలామణి అవుతున్నాయి. ఇవి ప్రముఖ కంపెనీలకి చెందిన వాటిలానే పోలికలుతో ఏమాత్రం నకిలీ అనేది పోల్చుకోకుండా వీటిని తయారు చేస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నారు నకిలీ కేటుగాళ్ళు. ఈ నకిలీ వస్తువులు డిటర్జెంటు, కాఫీ, టీ పౌడర్లకే కాకుండా ఆహార పదార్థాలకు కూడా నకిలీ వస్తువుల అమ్మకాలు జరుపుతూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. ఈ నకిలీ వస్తువులు జిల్లాలోని పార్వతీపురం, పాలకొండ, సాలూరు వంటి నగరాలతో పాటు గిరిశిఖర గ్రామాలలో అధికంగా జరుగుతుంది. అయితే జిల్లా అధికారుల పర్యవేక్షణ లోపం వలన ఇలాంటి ఉత్పత్తులు అమ్మకాలు జరుపుతున్నారన్నది సర్వత్రా వినబడుతుంది. నకిలీ వస్తువులకు తోడు ఒడిషా వస్తువుల అమ్మకాలు జిల్లాలో జోరుగా జరుగుతున్నాయి. పార్వతీపురం మన్యం జిల్లాకి ఒరిస్సా రాష్ట్రం పక్కనే ఉండటంతో ఒరిస్సాలో నిత్యావసర వస్తువుల ధరలు తక్కువగా ఉండడం వల్ల ఒరిస్సాలో అమ్మవలసిన గోధుమ పిండి, డిటర్జెంటు పౌడర్, సబ్బులు ఇటువంటి చాలా వస్తువులు జిల్లాలో అమ్మకాలు జరుగుతున్నాయి. పక్క రాష్ట్రం వస్తువులు జిల్లాలో అమ్మకం జరపడం వలన రాష్ట్ర ఆదాయానికి తీవ్రంగా గండి కొడుతున్నారు నకిలీ కేటుగాళ్ళు. ఉదాహరణకు ఐటీసీ కంపెనీకి చెందిన ఆశీర్వాద్ గోధుమ పిండి ధర ఆంధ్రాలో ధర 73 ఉండగా అదే గోధుమ పిండి ధర ఒరిస్సాలో 56గా ఉంది. హిందూస్తాన్ కంపెనీకి చెందిన సర్ఫ్ఎక్సెల్ పౌడర్ ఆంధ్రలో ధర 85 ఉండగా అదే వస్తువు ఒరిస్సాలో ధర 65గా ఉంది. ఇవేకాక సబ్బులు, సాల్ట్ ఇకా అనేక రకాల నిత్యవసర వస్తువులు ధరలు ఆంధ్రాకి ఒడిషాకి ధరలలో



వ్యత్యాసం ఉండడంతో ఒరిస్సా ఉత్పత్తులని ఆంధ్రాలోకి అక్రమంగా తీసుకొచ్చి అమ్మకాలు జరుపుతున్నారు. దీంతో రాష్ట్ర ఆదాయనికి గండి కొడుతూ తమ జోబులు నింపుకుంటున్నారు నకిలీ మాఫియా.. ఇప్పటికైనా జిల్లా విజిలెన్స్ అధికారులు నిద్ర మత్తు వీడి నకిలీ వస్తువులపై దాడులు చేస్తేగాని ఈ నకిలీ మాఫీయా ఆగడాలకు ముగింపు ఉండదు..

## రామాయపట్నం నుంచి కడపకు రైల్వే లైన్.. కేంద్రం ఓకే చెప్పిందన్న సీఎం చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్‌ను ఒక కీలకమైన ఈస్ట్-వెస్ట్ కార్గో కారిడార్‌గా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో నూతనంగా నిర్మిస్తున్న పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల పనుల పురోగతిపై సచివాలయంలో సోమవారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులలో కార్గో కార్యకలాపాలను వీలైనంత త్వరగా ప్రారంభించాలని స్పష్టం చేశారు. ఈ మూడు పోర్టుల ద్వారా పొరుగు రాష్ట్రాలైన ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తెలంగాణ, కర్ణాటకల నుంచి సరుకు రవాణా జరిగేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులను 2026 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని అధికారులు సీఎంకు వివరించారు. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ (బీపీసీఎల్) రిఫైనరీ ఏర్పాటు తర్వాత రామాయపట్నం పోర్టు ఒక ప్రధాన కంటైనర్, బల్క్ కార్గో కేంద్రంగా మారుతుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. రామాయపట్నం నుంచి కడప స్టీల్ ప్లాంట్ వరకు ప్రత్యేక రైల్వే మార్గాన్ని ఏర్పాటు చేసేందుకు రైల్వే శాఖ ఆమోదం తెలిపిందని ఆయన వెల్లడించారు.

పోర్టులకు సమీపంలో పోర్టు టౌన్‌షిప్‌లను ఏర్పాటు చేయడం ద్వారా వాణిజ్య కార్యకలాపాలు పెరుగుతాయని, పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధికి కూడా అపార అవకాశాలు ఉన్నాయని సీఎం దిశానిర్దేశం చేశారు. రెండో దశలో చేపడుతున్న బుడిగట్లపాలెం, పూడిమడక, కొత్తపట్నం ఫిషింగ్ హార్బర్ల నిర్మాణ పనులను కూడా వేగవంతం చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టు లేదా ఫిషింగ్ హార్బర్ ఉండేలా చూడటమే లక్ష్యమని, తద్వారా ఏపీ ఈస్ట్ కోస్ట్ లాజిస్టిక్స్ హబ్‌గా మారుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం గల్ఫ్ దేశాల్లో నెలకొన్న యుద్ధ వాతావరణంతో అక్కడి ఓడరేవులు ఇబ్బందుల్లో ఉన్నాయని, ఈ తరుణంలో భారత్‌లోని తూర్పు తీర పోర్టులే సురక్షితమన్న భావన బలపడుతోందని సీఎం అన్నారు. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని, ఏపీ పోర్టులను కార్గో రవాణాలో గేమ్ ఛేంజర్‌గా మార్చాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఏపీ మారిటైమ్ బోర్డు సీఈఓ అభిషేక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏమిటీ అర్ధరాత్రి బదిలీలు...?

పశ్చిమ బెంగాల్‌లో కీలక ఉన్నతాధికారులను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) బదిలీ చేయడంపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అర్ధరాత్రి వేళ ఈ బదిలీలు చేపట్టడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ కనుసన్నల్లోనే ఈసీ పనిచేస్తోందని, ఇది ప్రజాస్వామ్యంపై దాడి అని ఆరోపించారు. సోమవారం అర్ధరాత్రి రాష్ట్ర చీఫ్ సెక్రటరీ నందిని చక్రవర్తి, హోం సెక్రటరీ జేపీ మీనాలతో పాటు డీజీపీ, కోల్‌కతా పోలీస్ కమిషనర్‌ను ఈసీ బదిలీ చేసింది. దీనిపై మమత ఘాటుగా స్పందించారు. "అర్ధరాత్రి ఒంటి గంటకు నాకు మెసేజ్ వచ్చింది. ఇలాంటి చర్యలు ఎప్పుడైనా చూశారా? చీఫ్ సెక్రటరీ ఒక బెంగాలీ మహిళ. ఆమెను తొలగించారు. వీళ్లు బెంగాలీలకు, మహిళలకు వ్యతిరేకులు" అంటూ కేంద్రంపై మండిపడ్డారు. గతంలో అధికారుల బదిలీకి ముందు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ముగ్గురి పేర్లతో జాబితాను ఈసీ కోరేదని, కానీ ఈసారి ఏకపక్షంగా నిర్ణయం తీసుకుందని మమత ఆరోపించారు. "ఇదేమైనా ఢిల్లీ లడ్డూ అనుకుంటున్నారా? ఇది వాళ్ల జాగీరా?" అని ప్రశ్నించారు. డీజీపీగా ఉన్న పీయూష్ పాండే బెంగాలీ కాదని, ఆయనను కూడా తొలగించారని గుర్తు చేశారు. బీజేపీకి

అనుకూలంగా పనిచేసే వారిని మాత్రమే ఎంపిక చేసుకుంటున్నారని విమర్శించారు. వంటగ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ కోల్‌కతాలో నిర్వహించిన నిరసన ర్యాలీలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. "మీరు అన్నీ మార్చండి.. అయినా సరే బెంగాల్‌లో ప్రభుత్వం మారదు. ఇది నా మాట" అని స్పష్టం చేశారు. రాష్ట్ర మంత్రి శశి పంజా ఇంటిపై దాడి జరిగినట్లే, తన నివాసంపై కూడా దాడి చేసే అవకాశం ఉందని మమత ఆందోళన వ్యక్తం చేశారు. "ధైర్యం ఉంటే వచ్చి దాడి చేయండి. మేం ఎదుర్కొంటాం" అని సవాల్ విసిరారు. అదే సమయంలో, ప్రజలు సంయమనం పాటించాలని, రెచ్చగొట్టే చర్యలకు లొంగవద్దని సూచించారు.

# పొట్టి శ్రీరాములు విగ్రహంపై వైసీపీ విమర్శలు దుర్మార్గం

అమరావతిలో ఏర్పాటు చేసిన అమరజీవి పొట్టిశ్రీరాములు విగ్రహంపై వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలు దుర్మార్గమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు. భవిష్యత్ తరాలకు పొట్టిశ్రీరాము లు త్యాగనిరతి స్ఫూర్తిగా నిలవాలనే లక్ష్యంతో 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశామని, ఇది ఎన్నికల హామీని నిలబెట్టుకోవడమేనని స్పష్టం చేశారు. దోపిడీ, లూటీలకు అలవాటుపడిన వైసీపీ నేతలకు త్యాగాల విలువ తెలియడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ఆర్యవైశ్యులు తీవ్రంగా నష్టపోయారని ఆరోపించారు. ఎవరికీ సాయం చేయకూడదనే డీఎన్ఏ జగన్‌ది కాబట్టే, కన్నతల్లిని, చెల్లిని కూడా మోసం చేశారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం రూ. 14 లక్షల కోట్లు అడ్డగోలుగా అప్పు చేసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పూర్తిగా నాశనం చేసిందని మంత్రి విమర్శించారు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని తాము అధికారంలోకి వచ్చాక ఐసీయూలోకి తీసుకొచ్చామని అన్నారు. గత ప్రభుత్వ తప్పిదాలను ఒక్కొక్కటిగా సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ప్రధానమంత్రి మోదీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్ కల్యాణ్ రాష్ట్రంలో సౌకర్యవంతమైన ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నారని నిమ్మల రామానాయుడు వివరించారు.

## హైదరాబాద్‌లో వర్షం.. ఒక్కసారిగా మారిపోయిన వాతావరణం

హైదరాబాద్ సహా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఒక్కసారిగా వాతావ రణం మారిపోయింది. సోమవారం సాయంత్రం భాగ్యనగరంలో భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురవడంతో పలు ప్రాంతాలు జలమయమ య్యాయి. కార్యాలయాల నుంచి ఇంటికి వెళ్లే సమయంలో వర్షం పడటంతో ఉద్యోగులు, వాహనదారులు ఇబ్బందిప డ్డారు. మాదాపూర్, గచ్చిబౌలి, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఖైరతాబాద్, అమీర్‌పేట్, కూకట్‌పల్లి, సికింద్రాబాద్ ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. నగరంలో పలుచోట్ల రోడ్లపై నీరు మోకాళ్ల లోతుకు వచ్చింది. నగరంలో పలుచోట్ల భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. వరద నీటిని తొలగించేందుకు డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలు రంగంలోకి దిగాయి.

## గుండెపోటు కథ ఆమె సృష్టే.. వివేకా కేసులో సునీతపై అవినాశ్ రెడ్డి సంచలన ఆరోపణలు

- మొదటి పేజి తరువాయి

ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఈ కేసుకు సంబంధించి అనేక కీలక విషయాలను, తన వాదనలను ప్రజల ముందుంచారు. వివేకా హత్య జరిగిన తర్వాత 'గుండెపోటు' అనే కథనాన్ని తెరపైకి తెచ్చిందే సునీత, ఆమె భర్త నర్రెడ్డి రాజశేఖర్ రెడ్డి, బాబాయ్ నర్రెడ్డి శివప్రకాశ్ రెడ్డి అని అవినాశ్ రెడ్డి ఆరోపించారు. 2019 మార్చి 16న సిట్ అధికారులకు ఇచ్చిన వాంగ్మూలంలో సునీత స్వయంగా గుండెపోటు అనే అనుమానాన్ని వ్యక్తం చేశారని గుర్తుచేశారు. తన తండ్రికి గతంలో స్టెంట్ వేశారని, ఆ కారణంగానే గుండెపోటుతో బాత్రూంలో పడి మరణించి ఉండొచ్చని ఆమె చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. దీనికి బలం చేకూరుస్తూ, బీజేపీ నేత ఆదినారాయణ రెడ్డికి కూడా శివప్రకాశ్ రెడ్డి ఫోన్ చేసి వివేకా గుండెపోటుతో చనిపోయారని చెప్పిన వీడియోను అవినాశ్ ప్రదర్శించారు. తానే గుండెపోటు కథ అల్లి, ఇప్పుడు ఆ నెపాన్ని తమపైకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. హత్య జరిగిన ప్రదేశంలో దొరికిన లేఖ అత్యంత కీలకమైన సాక్ష్యమని, ఆ విషయం తెలిసినా సునీత, ఆమె భర్త పోలీసులకు సమాచారం ఇవ్వలేదని అవినాశ్ ఆరోపించారు. పీఏ కృష్ణారెడ్డి ద్వారా లేఖ ఫొటోలు, డెడ్ బాడీ ఫొటోలు చూసినా, అది హత్య అని స్పష్టంగా తెలుస్తున్నా విషయాన్ని దాచిపెట్టడం సాక్ష్యాలను తారుమారు చేయడమేనని అన్నారు. 2020 జులై 28న సీబీఐకి ఇచ్చిన వాంగ్మూలంలో లేఖ గురించి తనకు తెలుసని అంగీకరించిన సునీత, సరిగ్గా నెల రోజుల తర్వాత ఆగస్టు 27న ఇచ్చిన మరో స్టేట్‌మెంట్‌లో తనకు ఏమీ గుర్తులేదని చెప్పడం విచారణను పక్కదారి పట్టించడమేనని విమర్శించారు. ఒకసారి ఇచ్చిన వాంగ్మూలాన్ని కప్పిపుచ్చుకోవడానికి సీబీఐ మరో వాంగ్మూలం తీసుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ కేసులో ఎన్నో కీలకమైన అంశాలు ఉన్నప్పటికీ, వాటిపై సునీత ఎందుకు తదుపరి విచారణ కోరడం లేదని అవినాశ్ నిలదీశారు. "నిందితుడు దస్తగిరి తన వాంగ్మూలంలో, హత్యకు ముందు వివేకాను డాక్యుమెంట్ల కోసం తీవ్రంగా కొట్టామని, వాటిని తీసుకున్నాకే చంపామని చెప్పాడు. ఆ కీలకమైన డాక్యుమెంట్లు ఏవి? వాటిని రికవరీ చేయాలని సునీత ఎందుకు అడగడం లేదు? వివేకా రెండో భార్య షమీం, ఆమె కుమారుడు షహన్‌షాకు ఆస్తులు చెందకుండా ఉండేందుకు ఈ హత్య జరిగి ఉండవచ్చన్న కోణంలో ఎందుకు విచారణ జరపడం లేదు? వివేకా తన ఆస్తులను వారికి ఇవ్వాలనుకున్న విషయం విచారణలో స్పష్టమైంది. దీనివల్ల నష్టపోయేది ఎవరు? ఆ దిశగా దర్యాప్తు జరపాలని ఎందుకు కోరడం లేదు? దస్తగిరి తన స్టేట్‌మెంట్‌లో వివేకాకు ఉన్న అక్రమ సంబంధాల గురించి ప్రస్తావించాడు. ఆ నేపథ్యంలో కూడా హత్య జరిగి ఉండొచ్చు కదా? ఆ కోణంలో విచారణ జరపాలని ఎందుకు అడగడం లేదు? హత్య జరిగిన రోజు రాత్రి వివేకా ఇంటి వద్ద ఉండే అటెండర్ పండింటి రాజశేఖర్‌ను, సునీత తల్లి సౌభాగ్యమ్మ, భర్త రాజశేఖర్ రెడ్డి బలవంతంగా కానిపాకం పంపించారు. ప్రతిరోజూ ఉండే అటెండర్‌ను ఆ ఒక్కరోజే ఎందుకు పంపించాల్సి వచ్చింది? ఇది అనుమానాస్పదం కాదా?" అని అవినాశ్ ప్రశ్నించారు. హత్యలో తానే ఉన్నానని అంగీకరించిన అప్రూవర్ దస్తగిరి బెయిల్‌ను రద్దు చేయాలని తాము కోర్టుకు వెళితే, సునీత వెంటనే ఇంప్లీడ్ పిటిషన్ వేసి, లూథ్రా వంటి సీనియర్ న్యాయవాదిని పెట్టి మరీ దస్తగిరి బెయిల్‌ను ఎందుకు కాపాడుతున్నారని అవినాశ్ ప్రశ్నించారు. ఇది వారి మధ్య ఉన్న కుమ్మక్కును బయటపెడుతోందన్నారు. ఢిల్లీలోని ఓ తెలుగు పెద్దమనిషి అండతో సీబీఐ డైరెక్టర్‌ను నియమించుకుని, చంద్రబాబుతో కలిసి సునీత ఈ కేసు విచారణను పూర్తిగా తమకు అనుకూలంగా మార్చుకున్నారని అవినాశ్ ఆరోపించారు. తాము చెప్పినట్టు వాంగ్మూలం ఇవ్వని సాక్షులను సీబీఐ విచారించలేదని, కేవలం ట్యూటర్ చేసిన సాక్షులతోనే స్టేట్‌మెంట్లు రికార్డు చేయించిందన్నారు. హిమకుంట్ల గ్రామానికి చెందిన ఒక వ్యక్తిని, "అవినాశ్ రెడ్డి గుండెపోటు అని చెప్పాడని నువ్వు చెప్పాలి" అని సునీత, ఆమె భర్త ఒత్తిడి చేశారని, కానీ ఆ వ్యక్తి అబద్ధం చెప్పడానికి నిరాకరించారని వివరించారు.

రాబోయే ఎన్నికల వరకు ఈ కేసును రాజకీయంగా వాడుకోవాలనేది చంద్రబాబు, సునీతల ఉమ్మడి లక్ష్యమని అవినాశ్ రెడ్డి ఆరోపించారు. కేసు విచారణలో అనవసర పిటిషన్లు వేస్తూ ట్రయల్‌ను ఆలస్యం చేస్తున్నారని మండిపడ్డారు. దేవుడి దయ, చట్టం ముందు తాను నిర్దోషిగా నిరూపించుకుంటానని, నిజం ఏదో ఒక రోజు తప్పకుండా బయటకు వస్తుందని పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు.

# కలెక్టరేట్‌లో పి జి ఆర్ ఎస్ లో 241 అర్జీలు స్వీకరణ



కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 16 :**స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాల్లో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖలకు పంపించి, నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించే చర్యలు తీసుకుంటున్నా మని తెలిపారు. కలెక్టరేట్‌లో పి జి ఆర్ ఎస్ లో 241 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ మాట్లాడుతూ రెవెన్యూ క్లినిక్ ద్వారా ప్రజల అర్జీలను పారదర్శకంగా అర్హత ఆధారంగా పరిష్కారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

. . .

శాఖల వారీగా అత్యధికంగా రెవెన్యూ శాఖలో 103 అర్జీలు, పంచాయత్ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో 59, హోం శాఖలో 11 అర్జీలు నమోదయ్యాయి. శక్తి శాఖలో 7, వ్యవసాయం సహకార శాఖలో 5, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం పౌర సరఫరాల శాఖలో 5, పాఠశాల విద్యలో 5, పరిశ్రమలు మరియు వాణిజ్యంలో 4, రవాణా--రోడ్లు--భవనాల్లో 3, స్వర్ణ గ్రామం--స్వర్ణ వార్డు పథకంలో 3, జలవనరుల్లో 3, మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధిలో 3, సామాజిక సంక్షేమంలో 3, ఉన్నత విద్యలో 2, హౌసింగ్‌లో 1, మహిళలు--పిల్లలు--వికలాంగులు--వృద్ధుల సంక్షేమంలో 1, ఆరోగ్యం--వైద్యం-- కుటుంబ సంక్షేమంలో 1 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామ మూర్తి,, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు , ఇతర జిల్లా అధికారులు హాజరయ్యారు.

# పెన్ పవర్

పోలవరం - ఏలూరు


తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

## చింతూరులో ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి



**చింతూరు, పెన్ పవర్ మార్చి 16:**అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా చింతూరులో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. సోమవారం టిడిపి మండల అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ నివాస ప్రాంగణంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మొహమ్మద్ జమాల్ ఖాన్ మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం సాధించాలనే సంకల్పంతో పొట్టి శ్రీరాములు 58 రోజులపాటు అమరణ నిరాహార దీక్ష చేసి 1952 డిసెంబర్ 15న తుదిశ్వాస విడిచారని గుర్తుచేశారు. ఆయన త్యాగం ఫలితంగానే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడి నేడు ఆంధ్రులుగా గర్వంగా జీవిస్తున్నామని అన్నారు. మద్రాస్ రాష్ట్రంలో కలిసి ఉన్న సమయంలో తెలుగు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఆ పరిస్థితులకు ముగింపు పలికేందుకు పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేశారని కొనియాడారు. లక్ష్య సాధనలో వెనుకడుగు వేయకుండా పాలకులకు ఎదిరించి రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడిగా పొట్టి శ్రీరాములు నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ టిడిపి అధ్యక్షులు మొహమ్మద్ జహంగీర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుడు పీ. సాల్మన్ రాజు, కట్ట శంకర్, ఎండి రియాజ్, షేక్ షరీఫ్, జ్ఞాన సుందర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు విశ్వ విద్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహ ఆవిష్కరణ



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 16:**పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని సోమవారం ఆవిష్క రించారు. రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య డి. మునిరత్నం నాయుడు ఆధ్వర్యంలో ఈ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కలెక్టర్ కీర్తి చేకూరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు, మండలి బుద్ధ ప్రసాద్ తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, తెలుగు విశ్వవిద్యాలయాన్ని రాష్ట్రానికి తలమానికంగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధుల సహకారం తో కృషి జరుగుతోందని,

సభాధ్యక్షులు, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, తెలుగు విశ్వవిద్యాలయానికి పూర్వ వైభవం తీసుకు రావడంలో తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. విశ్వవిద్యాలయాలు విద్యాబోధనతో పాటు చరిత్రను, మహనీయుల త్యాగాలను గుర్తుచేసే కేంద్రాలుగా ఉండాలని ఆకాంక్షించారు. తెలుగు భాషను వారసత్వ సంపదగా భవిష్యత్ తరాలకు అందించడం గురుతర బాధ్యత అని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ, తెలుగు జాతి గౌరవం , ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని విద్యాలయ ప్రాంగణంలో ప్రతిష్ఠించడం యువతలో స్ఫూర్తిని నింపుతుం దన్నారు. ఈ సందర్భంగా విగ్రహ నిర్మాణం చేసిన శిల్పి రాజ్‌కుమార్ కృషిని ప్రజాప్రతినిధులు అభినందించారు. వీసీ డి మునిరత్నం నాయుడు మాట్లాడుతూ, 8 అడుగుల ఎత్తుతో కాంస్య విగ్రహాన్ని కొత్తపేటకు చెందిన ప్రముఖ అంతర్జాతీయ శిల్పి డాక్టర్ డి. రాజ్‌కుమార్ వుడయార్ రూపొందించారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 25 పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాలను రూపొందించి నట్లు శిల్పి రాజ్‌కుమార్ తెలిపారు. నన్నయ్య విశ్వవిద్యాలయం వీసీ వి ప్రసన్న శ్రీ, స్థానిక ప్రజా ప్రతినిధులు, యూనివర్సిటీ ప్రొఫెసర్లు తదితరులు పాల్గొన్నారు.

## కలిశాల తో భారీ ఉంరేగిపు బలుసులమ్మ కు అభిషేకాలు








**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మార్చి 16:**బలుసులమ్మ అమ్మ వారి జాతరా సందర్భంగా 5 రోజు కలిశాల తో మహిళలతో భారీ ఉంరేగిపు నిర్వహించారు.

మాతృశ్రీ బలుసులమ్మ వారికి పంచ గావ్యాలు, పంచ ద్రవ్యాలతో. అవబృత స్నానం. చేయించేందుకు..సువాసిని లు, ముత్తైదువులు.... కలశాలతో... జలాలను తీసుకువచ్చి తొలుత గొల్లగూడెం వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేసి ఊరేగింపుగా.. బలుసులమ్మ ఆలయానికి చేరుకున్నారు

అనంతరం పూజలు చేస్తున్నారు. దేవి పాదం... దేవన్ పాదం....అంటూ భక్తి పారవశ్యంతో.... కలశాలు నెత్తిన ధరించి బస్ స్టాండ్ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి పాదయాత్రగా బయలుదేరిన. మహిళా భక్త జనం కలశాలు తో భారీ ఎత్తున భక్తులు పోటెత్తారు.అక్కడ నుండి తినిమార్ డాప్పులు లతో జై బలుసులమ్మ అంటూ నినాదాలు లతో మెయిన్ రోడ్ మీదుగా బలుసులమ్మ ఆలయంవద్ద చేరుకొని వేద పండితుల చే బలుసులమ్మ కు పంచ అమృత లతో వివిధ రకాల పండ్ల రసాలతో అమ్మవారి కి అభిషేకం చేశారు. అనంతరం కలిశాలతో వచ్చిన మహిళా భక్తులకు నేరుగా వారి చేతులు మీదగా అమ్మవారికి అభిషేకలు నిర్వహించారు...

## జిల్లాలో ప్రశాంతంగా పదవ తరగతి వార్షిక పరీక్షలు

### 138 పరీక్షా కేంద్రాల్లో 24,166 మంది విద్యార్థులు హాజరు : కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 16 :**

రూరల్ మండలం స్థానిక హుకుంపేట జెడ్పీ హై స్కూల్‌లో నిర్వహిస్తున్న పదవ తరగతి వార్షిక పరీక్షలను జిల్లా కలెక్టర్ కలెక్టర్ కీర్తి చేకూరి ఆకస్మికంగా సోమవారం తనిఖీ చేశారు. పరీక్షా నిర్వహణ తీరును పరిశీలిస్తూ తరగతి గదుల్లో మౌలిక సదుపాయాలు, పాఠశాల ఆవరణ పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణ, విద్యార్థులకు ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, ప్రతి తరగతి గదిలో సరైన వెలుతురు, గాలి ప్రసరణ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

వేసవి దృష్ట్యా విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీరు అందుబాటులో ఉంచడంతో పాటు, వైద్య శిబిరాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరుగు తున్నాయని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 138 పరీక్షా కేంద్రాల్లో 24,424 మంది విద్యార్థులకు గాను 24,166 మంది విద్యార్థులు హాజరయ్యారు.

ఏ పి ఓ ఎస్ ఎస్ పరీక్షలు కూడా ప్రశాంతంగా, జిల్లాలోని 26 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించినట్లూ అధికారులు తెలిపారు. ఈ పరీక్షల్లో తెలుగు సబ్జెక్టుకు 2,392 మందికి గాను 1,833 మంది హాజరయ్యారు.

పరీక్షా కేంద్రాల తనిఖీలలో భాగంగా జిల్లా కలెక్టర్ హుకుంపేట జెడ్పీ హై స్కూల్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేయగా, జిల్లా స్థాయి పరిశీలనాధికారులు 7 కేంద్రాలు, జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి 4 కేంద్రాలు, ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్లు సంయుక్తంగా 8 కేంద్రాలు, ఫ్లయింగ్ స్క్వాడ్లు 69 కేంద్రాలను తనిఖీ చేశారు. తొలి రోజున 88 పరీక్షా కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించినట్లు జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి కె. వాసుదేవరావు తెలిపారు.

01

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

క్లాసిఫైడ్ యాడ్స్

కేవలం

యాడ్ 100/-కే

' ఐదు రోజులకు '

'4 సెం.మీ 4 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి '

93948 55244

షరతులు వర్తిస్తాయి

## అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలు స్ఫూర్తిదాయకం





- రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవి
- జాయింట్ కలెక్టర్ స్మరణ రాజ్

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ ,మార్చి 16 :**ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని తెలుగు ప్రజలు ఎప్పటికీ మరువరాదని రంపచోడవరం శాసనసభ్యులు, లెజిస్లేటివ్ చైర్‌పర్సన్ మిరియాల శిరీష దేవి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ స్మరణ రాజ్ పేర్కొన్నారు.సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు గొర్లె సునీత, ఎంపీపీ బంధం శ్రీదేవి, జడ్పీటీసీ సభ్యురాలు పండ వెంకటలక్ష్మి, రంపచోడవరం సర్పంచ్ మంగ బొజ్జయ్య తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ, పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16న నెల్లూరులో జన్మించి, 1952 డిసెంబర్ 15న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం 58 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి అమరులయ్యారని తెలిపారు. ఆయన త్యాగం ఫలితంగానే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని దేశ సేవ చేసిన మహానీయుడని అన్నారు.పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ మాట్లాడుతూ, తెలుగువారి ఆత్మగౌరవం కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని అన్నారు. ఆయన నిరాహార దీక్ష ఫలితంగానే తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం సాధ్యమైందని పేర్కొన్నారు.రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు గొర్లె సునీత మాట్లాడుతూ, తెలుగు ప్రజల హక్కులు, ఆత్మగౌరవం కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు ఆశయాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. దేశాభివృద్ధి కోసం ప్రతి భారతీయుడు తనవంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా అమరావతి నుండి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రసంగాలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజలకు వినిపించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ లోత లక్ష్మణ్, ఏపీఓ జనరల్ డీఎస్పీ రమణ, తహసీల్దార్ పి. బాలాజీ, ఎంపీడీవో ప్రసాద్, ఐటీడీఏ పరిపాలన అధికారి ఎర్రంశెట్టి రాజు, డిప్యూటీ ఎంపీడీవో హరిబాబు, ఏపీవో బి. సత్యనారాయణ, ఏఎస్ఓ విజయభాస్కర్, స్థానిక నాయకులు అడబాల బాపిరాజు, పండ చెల్లన్న దొర, గణపతి, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ నిర్మల, వీఆర్వోలు శివకుమార్, ఏ చిన్నరాజు, సూపర్వైజర్ జి. కుసుమ, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆ కోటి 25 లక్షల సొమ్మును తక్షణమే రికవరీ చేయాలి.

* సంత పాటదారులపై చర్యలు తీసుకోవా లి కర్నాకుల.



**గోకవరం పెన్ పవర్ మార్చి16 :**–గోకవరం పంచాయతీ లో వారపుసంత పాటలు పాడుకున్న పాట దారులపై చర్యలు తీసుకొని, సొమ్మును రికవరీ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం నాడు గోకవరం పంచాయతీ సెక్రటరీకి ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు పంచాయతీ కార్యదర్శి వై సూరిబాబుకు వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2020 నుంచి ఇప్పటివరకు గోకవరం సంతలో గేదెలు,మేకలు,కోళ్లు,నిత్యవసర,అత్యవసర దుకాణాల పేరుతో ప్రతి సంవత్సరం పంచాయతీ వారు పాటలు నిర్వహించడం జరుగుతుందని ప్రతి వారం పాటదారులు ఆసీల పేరుతో దుకాణదారుల దగ్గర నుంచి డబ్బును కట్టించుకుంటున్నారని.ఒకవేళ దుకాణదారుడు ఆడబ్బు కట్టకపోతే దుకాణం వేయ కుండా చేసి,వారి పొట్ట కొడుతున్నారని ఆయన తెలిపారు.కానీ పాటదారులు పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతో, రాజకీయ నాయకుల అండదండలతో ఇప్పటివరకు కోటి 25 లక్షలకు పైగా సొమ్ము పంచాయతీకి చెల్లించలేదంటే ఎంత నిర్లక్ష్య వైఖరి, ఎంత దోపిడీతనం కనబడుతుందో తెలుస్తుందని ఆయన విమర్శించారు. కోటి 25 లక్షల సొమ్మును చెల్లించకుండా, మరల పాటలు పెట్టడానికి చూస్తున్నారంటే పంచాయతీ వారికి ఏ విధంగా, ఎంత మొత్తంలో ముడుపులు అందుతున్నాయో ప్రజలు తెలుసుకోవాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు పత్రికల ద్వారా తెలుపుతున్నాను అన్నారు.తక్షణమే పాటదారులపై చర్యలు తీసుకొని, పంచాయతీకి రావలసిన సొమ్ము కోటి 25 లక్షల రూపాయలను రికవరీ చేయాలని, బకాయిలు చెల్లించిన తర్వాతనే కొత్త పాటలు పెట్టాలని ఈ సందర్భంగా పంచాయతీ అధికారులకు తెలిపారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆంధ్రప్రదేశ్ రైతు–కూలీ సంఘం ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు హెచ్చరించారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం



**వై రామవరం, పెన్ పవర్, మార్చ్16:** మండలంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని ఎంఈఓ 2, ఎం జోగేశ్వరరావు తెలిపారు.

మండలంలో ఉన్న డొంకరాయి పరీక్షా కేంద్రంలో 74 మంది విద్యార్థులు, యార్లగడ్డ ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాల పరీక్షా కేంద్రంలో 168 మంది విద్యార్థులు, మారేడుమిల్లి మండలం బోదులూరు పరీక్షా కేంద్రంలో 47 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. యార్లగడ్డ పరీక్ష కేంద్రంలో ఒక విద్యార్థి ఆబ్సెంట్ అయ్యారన్నారు. మొదటి రోజు పరీక్షకు ప్లేయింగ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించారని ఎంఈఓ తెలిపారు. సిట్టింగ్ స్క్వాడ్ గా ఏవో సుజాత విధులు నిర్వర్తించారని అన్నారు. యార్లగడ్డ పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు 9 రూములు ఏర్పాటు చేయడం జరిగిందని, 10 మంది ఇన్విజిలేటర్లు నియమించడం జరిగిందన్నారు.


## గిరిజనుల భూ సమస్యల పరిష్కారానికి చర్యలు



**జేసీ బచ్చు స్మరణ్ రాజ్**

**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ మార్చి 16 :**జిల్లాలోని గిరిజనుల భూ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ తెలిపారు.సోమవారం రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో రెవెన్యూ సమస్యలు, భూ సమస్యలు, కొత్త డి–పట్టాలు, భూ సేకరణ, వెబ్‌ల్యాండ్ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా రెవెన్యూ క్లినిక్‌ను నిర్వహించి వచ్చిన దరఖాస్తులను అధికారులు పరిశీలించారు. ప్రతి దరఖాస్తును సంబంధిత మండలాల తహసీల్దారులకు పంపించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఆధారంగా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జేసీ తెలిపారు.రెవెన్యూ శాఖకు వచ్చిన సమస్యలపై ప్రతి వారం సమీక్ష నిర్వహించి ఎన్ని దరఖాస్తులు పరిష్కరించబడ్డాయి, ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయో సంబంధిత అధికారులతో నిరంతరం సమీక్షిస్తామని చెప్పారు. భూ సమస్యలకు సంబంధించిన రికార్డులను పూర్తిగా పరిశీలించి సమస్య పరిష్కారంపై దరఖాస్తుదారులకు సమాచారం ఇవ్వాలని అధికారులకు సూచించారు.అనంతరం ఐటీడీఏ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ వారం మొత్తం 56 దరఖాస్తులు స్వీకరించినట్లు జేసీ తెలిపారు. వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలను పూర్తిస్థాయిలో పరిశీలించి అర్హత కలిగిన వారికి పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ డి.ఎన్.వి. రమణ, పీజీఆర్ఎస్ ఇన్‌చార్జి టి. శ్రీనివాస్ విశ్వనాథ్, సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, డీఎంహెచ్‌వో సరిత, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ దాసరి రత్నాకరరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామ్మోహన్, ఉద్యానవన శాఖ అధికారి దేవదానం, జీసీసీ డీఎం జయశ్రీ, పీఏఓ ఎల్.రాంబాబు, తహసీల్దారులు, ఎంపీడీవోలు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాస్ వెల్ఫేర్ మినిస్ట్రీస్ మరియు బెతెస్త ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం....



**అడ్డతీగల , పెన్ పవర్, మార్చ్ 16:** అడ్డతీగల సీతారామరాజు కాలనీలో మార్చి 20 శుక్రవారం మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు బెతస్థ ప్రార్థనా మందిరం నిర్వాహకులు బ్రదర్ నిస్సి కుమార్ తెలిపారు. ఈ శిబిరంలో రక్త పరీక్షలు, గర్భిణీలకు పరీక్షలు, దంత పరీక్షలు, చిన్నపిల్లలకు వైద్య పరీక్షలు, బిపి మరియు షుగర్, ఎక్స్రే మరియు ఈసీజీ, కంటి పరీక్షలు ( అర్హులైన వారికి కళ్ళజోళ్ళు ) అందజేయడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా దీర్ఘకాలిక వ్యాధులతో ఇబ్బంది పడే ప్రతి ఒక్కరు ఈ మెగా వైద్య శిబిరం సేవలు అందిస్తుందని, ఉచితంగా మందులు కూడా పంపిణీ చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని బ్రదర్ నిస్సి కుమార్ తెలిపారు.

## ఆ గ్రామాలకు రోడ్డు నిర్మాణాలు చేపట్టాలి




**ఐటిడీఏ పి.ఓకు వినతిపత్రం**

**గంగవరం, రంపచోడవరం పెన్ పవర్ మార్చి 16:** పోలవరం జిల్లా దేవీపట్నం మండలంలోని పలు గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతూ గ్రామ ప్రజలు ఐటిడీఏ ప్రాజెక్టు అధికారికి వినతిపత్రం సమర్పించారు. సోమవారం రంపచోడవరం ఐటిడీఏ కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ గ్రీవెన్స్ కార్యక్రమంలో వి.రామన్నపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని రామన్నపాలెం, లక్ష్మీపురం, గుంపనపల్లి, నూనెపల్లి తదితర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రంపచోడవరం నియోజకవర్గ వైకాపా యువజన నాయకులు పండా సిద్ధార్థ దొర ఆధ్వర్యంలో గ్రామస్తులు ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి బచ్చు స్మరణ్ రాజ్ కు వినతిపత్రం అందజేశారు. ఏజెన్సీ ప్రాంతంలో స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ సరైన రహదారులు లేకపోవడం బాధాకరమని తెలిపారు. రోడ్డు సౌకర్యం లేక గ్రామ ప్రజలు కాలువలు, వాగులు దాటి తమ గ్రామాలకు చేరుకోవాల్సి వస్తోందని పేర్కొన్నారు. అత్యవసర వైద్య సేవలు అందించడంలో కూడా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు.ప్రస్తుతం లక్ష్మీపురం, గుంపనపల్లి, నూనెపల్లి గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి చేరుకోవాలంటే గోకవరం మీదుగా సుమారు 40 కిలోమీటర్లు చుట్టూ తిరిగి ప్రయాణించాల్సి వస్తోందని తెలిపారు. ఈ గ్రామాల మధ్య వంతెనలు, రహదారులు నిర్మిస్తే ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని పేర్కొన్నారు.ఈ విషయంపై స్పందించిన ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి బచ్చు స్మరణ్ రాజ్ సంబంధిత అధికారులకు త్వరలోనే రోడ్డు నిర్మాణాల కోసం అంచనా వ్యయాలు సిద్ధం చేయాలని ఆదేశించారు.పి.ఓను కలిసిన వారిలో దేవీపట్నం మండల నాయకులు కుంజం శివరామకృష్ణ దొర, కోసు అచ్చిబాబు (రంపచోడవరం ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్), రామన్నపాలెం ఎంపీటీసీ ముర్ల శిరీష, తోకల శ్రీను, సాదల వెంకటరెడ్డి, సోముల మంగిరెడ్డి, కాల సత్యరాజు (సొసైటీ డైరెక్టర్), సోముల బాబురావు రెడ్డి, చవలం రాజన్న దొర, చవలం శ్రీరాములు దొర, తాళ్లూరి వెంకటరెడ్డి, మనకం భవాని, కుండ్ల రాంబాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ సీపీ కుటుంబాన్ని పరామర్శించిన వడ్డి రఘురామ్



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మార్చి 16.** పెంటపాడు మండలం పడమర విప్పరు గ్రామం వడ్డిగూడెం ప్రాంతానికి చెందిన వైసీపీ నేత గణసాల నాగరాజు తండ్రి ఆదిశేషు అకాలమరణం చెందారు. విషయం తెలుసుకున్న తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇంచార్జ్ వడ్డి రఘురామ్ నాయుడు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పడమర విప్పరు వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు మరియు పట్టణ వార్డు ఇంచార్జ్ లు వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్యశాఖ ఇంటింటా నిర్వహిస్తున్న క్యాన్సర్ సర్వేకు ప్రజల సహకరించాలి

* గోకవరం సి హెచ్ సి డాక్టర్ జి వైశాలి.






**గోకవరం పెన్ పవర్ మార్చి 16:**–వైద్య ఆరోగ్యశాఖ నిర్వహిస్తున్న క్యాన్సర్ సర్వేకు ప్రజలంతా సహకరించాలి గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ( ప్రభుత్వ ఆసుపత్రి ) వైద్యురాలు డాక్టర్ జి వైశాలి కోరారు. సోమవారం గోకవరంలోని సి. హెచ్. సి సూపరింటెండెంట్ డా. రామలక్ష్మి అధ్యక్షతన ఎన్. సి. డి. సి. డి విభాగానికి ఇటీవల నూతనంగా వచ్చిన డా.జి. వైశాలి రోగులనుద్దేశించి ఆరోగ్యవిద్య మరియు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా డా. వైశాలి మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులు విధిగా పరీక్షలు చేయించుకోవాలని మందులతో పాటు మంచి ఆరోగ్య అలవాట్లు పాటించాలని బి. పి, షుగర్, గుండె జబ్బులకు ప్రారంభ సమయములోనే నిర్ధారణ చేయించు కోవాలని అందుకు మా సిబ్బంది ఇంటింటా సర్వే కి వస్తున్నారని వాళ్ళకి సహకరించాలని కోరారు. ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేస్తే తర్వాత అనారోగ్యం తీవ్రమై ఇబ్బందులకు గురవుతారని తెలిపారు. మరియు ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరిగి క్యాన్సర్ సర్వే నిర్వహిస్తున్నారని ప్రతీ ఒక్కరూ సహకరించి వారి ఆరోగ్య స్థితిగతులను వివరాలను తెలుపాలని తెలిపారు.సూపరిండెంట్ డా.రామలక్ష్మి మాట్లాడుతూ ప్రతీ పేషెంట్ వారి అనారోగ్య వివరాలు మందులు ఒక చిన్న నోటుబుక్ లో నమోదు చేయించుకొని క్రమంగా హాస్పటల్ కి వచ్చినపుడు తీసుకొని వచ్చినచో రోగి వివరాలు పూర్తిగా తెలిసికొనుటకు అవకాశం మంచి సేవలు అందించగలమని అన్నారు.సంక్రమిత, అసంక్రమిత విభాగం నకు సంబంధించి అందించే సేవలు ఉపయోగించు కోవాలన్నారు సూపరిండెంట్ డా.రామలక్ష్మి తెలిపారు. ఈకార్యక్రమములో సి. హెచ్. సి స్టాఫ్ నర్స్ లు నయోమి, సౌజన్య మరియు జి. కొత్తపల్లి పి. హెచ్. సి నుండి ఎమ్. పి. హెచ్. ఏ లు పవన్, రమణ పలువురు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రంలోనే 10 వ తరగతి ఫలితాల్లో నెంబర్ వన్ గా మన స్కూలు నిలవాలి.

* భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ చైర్మన్ గల్లా



**గోకవరం పెన్ పవర్ మార్చి 16 :--** పదో తరగతి 2026 వ పబ్లిక్ పరీక్షల్లో మన భూపతి పాలెం రెసిడెన్షియల్ స్కూలు రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవాలని స్కూల్ తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ గల్లా రాము ( రామచంద్రరావు ) విద్యార్థులను కోరారు. నేటినుండి ప్రారంభమైన పదో తరగతి పరీక్షలకు వెళుతున్న విద్యార్థులను కలిసి వారికి మనోధైర్యం చెప్పి పరీక్షా సమయాన్ని సక్రమంగా వినియోగించు కోవాలని ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా క్లుప్తంగా జవాబులు రాయాలని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు. అనంతరం పరీక్షలకు వెళుతున్న విద్యార్థులకు చైర్మన్ రాము కరచాలనం చేస్తూ ఆల్ ద బెస్ట్ అని ధైర్యం చెబుతూ సాగనంపారు తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ గల్లా రాము ( రామచందర్రావు ) వెంట పలువురు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

## గోకవరంలో ప్రారంభమైన 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలు.

* మొదటిరోజు తెలుగు పరీక్షకు 07 గురు విద్యార్థులు గైర్హాజరు.





**గోకవరం పెన్ పవర్ మార్చి 16 :--** గోకవరంలోని సోమవారం ఉదయం 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమయ్యాయి అని మండల విద్యాశాఖ అధికారిణి బి గౌరమ్మ తెలిపారు. మండలంలోని మొత్తం 797 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాస్తారని వీరికి భూపతిపాలెం ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ లో 129మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా ఒకరు గైర్హాజరు అయ్యారని, గోకవరం జిల్లా పరిషత్ హై స్కూల్ 140 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా ఇద్దరు గైర్హాజరు అయ్యారని, కామరాజుపేట జిల్లా పరిషత్ హై స్కూల్ లో 155 మంది,రంపఎర్రంపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ లో 180 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా ఇద్దరు గైర్హాజరు అయ్యారని,ఏపీ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్ వీరలంకపల్లిలో 93 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా ఇద్దరు గైర్హాజరు అయ్యారని, మొదటి రోజు తెలుగు పరీక్షకు మండలం మొత్తం ఏడుగురు పరీక్షలు గైర్హాజరు అయ్యారని మండల విద్యాశాఖ అధికారులు బి గౌరమ్మ,, ఎమ్ చిమ్మిరాజు దొర లు ఒక ప్రకటనలో తెలిపారు.

## డా.వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 125 వ జయంతి వేడుకలు




**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మార్చి 16.** అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి 125 వ జయంతి వేడుకలు సోమవారం వెంకట రామన్నగూడెం డా.వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం

పరిపాలన భవనంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయం ఉపకులపతి డా. కె. ధనుంజయరావు విచ్చేసి, అమరజీవి పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ "పొట్టి శ్రీరాములు గొప్ప స్వాతంత్ర సమరయోధుడే కాకుండా, గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. తన ప్రాణ త్యాగం చేసి మనకు రాష్ట్రాన్ని సాధించిన ఆ మహనీయుడు రుణం తీర్చుకోలేనిది" అని నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు రిజిస్ట్రార్ డా. ఎం. మాధవి, డీన్ ఆఫ్ హార్టికల్చర్ డా . బి. ప్రసన్నకుమార్, డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డా . జి. రామానందం, విస్తరణ సంచాలకులు డా. సిహెచ్. రూత్, డీన్ ఆఫ్ పీజీ స్టడీస్ డా. ఎస్. సూర్య కుమారి, యూనివర్సిటీ లైబ్రేరియన్ డా సి మధుమతి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా.ఎస్.ఎస్. విజయ పద్మ పాల్గొన్నారు

## 28 29 తేదీలలో జరుగు ప్రశిక్షణ కార్యక్రమానికి సమీక్ష



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్.** తాడేపల్లిగూడెం పట్టణ బిజెపి అధ్యక్షులు దువ్వ శ్రీనివాస్ ఆధ్వర్యంలో దీన దయాల్ మహా అభియాన్ 2026 ప్రశిక్షణ కార్యక్రమానికి కావలసిన ఏర్పాట్లపై ఏర్పాటు చేసిన సమావేశానికి అధ్యక్షత వహించిన నరసాపురం జిల్లా బిజెపి ప్రసెక్షణ అధ్యక్షులు ఈతకోట తాతాజీ తాడేపల్లిగూడెం పట్టణ ప్రశక్షణ ఇన్చార్జిలు నరిశే సోమేశ్వరరావు గట్టిం మాణిక్యాలరావు

పాటే నాగేశ్వరరావు ఎస్సీ ఎస్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం జగపతిరామయ్య జిల్లా యువమోర్చా అధ్యక్షులు పచ్చ గోపాలకృష్ణ రాష్ట్ర యువమోర్చా ఉపాధ్యక్షురాలు గట్టం సింధు బిజెపి సీనియర్ నాయకులు కర్రి ప్రభాకర్ బాలాజీ కంచుమర్తి నాగేశ్వరరావు కోట రాంబాబు చిట్యాల రాంబాబు రామ గాని సత్యనారాయణ యోమర్చ నాయకులు కంచర్ల రాజా తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా తాడేపల్లిగూడెం బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్ ఈతకోట తాతాజీ ఇన్చార్జ్ నరిసే సోమేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 28 29 తేదీలలో జరుగు ప్రశిక్షణ కార్యక్రమానికి వివాహ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేయడమైనది దానికి సంబంధించి ఏర్పాట్లు తొమ్మిది అంశాలుగా విభజించి వాటికి ఇన్చార్జిల్ని వేయడమైనది.ఈ ప్రశిక్షణ ద్వారా బిజెపి నాయకులు కార్యకర్తలు బిజెపి యొక్క పూర్వ చరిత్ర ప్రస్తుత అభివృద్ధి జరుగుతున్న అంశాల పట్ల పూర్తి అవగాహన చేసుకుంటాకే ఉపయోగపడుతుందని తెలిపారు

## ప్రజల క్షేమం కోసం కృషి చేద్దాం : ఎమ్మెల్యే బొలిశెట్టి.



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మార్చి 16.** పదవుల కోసం,అధికారం కోసం కాకుండా ప్రజాక్షేమమే లక్ష్యంగా జనసైనికులు కృషి చేయాలని స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఎమ్మెల్యే స్థానిక విడిది కార్యాలయంలో సోమవారం, పట్టెంపాలెం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు జనసేనలో చేరారు.ఎమ్మెల్యే వారిని పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను వంద శాతం నెరవేర్చే విధంగా తాను కృషి చేస్తున్నానన్నారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ ఉండటంతో గ్రామాల అభివృద్ధికి అవకాశం ఏర్పడిందని అన్నారు.

తాడేపల్లిగూడెం నియోజకవర్గం లో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. రాజకీయ విభేదాలను పక్కనపెట్టి గ్రామాల అభివృద్ధికి అందరూ కలిసి రావాలన్నారు.

తాను రాజకీయ వేధింపులకు దూరంగా ఉంటానని,ఏ పార్టీ వారైనా ప్రజలందరికీ న్యాయం చేయడమే తన విధానమని అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలని, తర్వాత అభివృద్ధి, సంక్షేమాలే ముఖ్యమని అన్నారు.2019లో ఓటమి చెందినప్పటికీ పట్టెంపాలెం గ్రామస్తులు తన పట్ల ఎంతో ఆదరాభిమానాలు చూపించారని, వారి రుణం తీర్చుకుంటానన్నారు. పట్టెంపాలెం అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని తెలియజేశారు.

ఈ కార్యక్రమం లో ఆరుగొల్లు వెంకన్న, కడలి వెంకటేశ్వరరావు, చేపల గంగరాజు, చేపల సతీష్, చాపల శ్రీను, గడ్డం నాగార్జున, కాసగాని సూరి చంద్రం, జయరాజు, తానేటి సుబ్బారావు, చేపల వనవయ్య, చేపల పెద్దిరాజు, బొమ్మ మార్నియ్యా, బొమ్మ చిట్టయ్య, మద్దాల వెంకట్రావు, కడియం ప్రసాద్, నిడదవోలు వెంకటేష్ తదితరులు జనసేన లో చేరారు.

ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు అడపా ప్రసాద్,గ్రామ సర్పంచ్ బొనిగే పోతన్న, రాయుడు శ్రీను, వాసు తదితరులు పాల్గొన్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పొ. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## బిజెపి యువమోర్చా అధ్యక్షులు గా కంచెర్ల, మహిళమోర్చా అధ్యక్షురాలు గా గోకా మహాలక్ష్మి ఎస్టీ మోర్చా పట్టణ అధ్యక్షురాలు గా కళ్యాణి.







**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. మార్చి 16.** భారతీయ జనతా పార్టీ యువమోర్చా తాడేపల్లిగూడెం పట్టణ అధ్యక్షునిగా కంచర్ల రాజా ను నియమించినట్టు బిజెపి పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీను సోమవారం తెలిపారు. మహిళా మోర్చా గూడెం పట్టణ అధ్యక్షురాలిగా గోకా మహాలక్ష్మి నీ నియమితులయ్యారు. ఎస్టీ మోర్చ తాడేపల్లిగూడెం అధ్యక్షురాలుగా కూతాడ కళ్యాణి నియమించినట్టు దువ్వ శ్రీను పేర్కొన్నారు. యువ మోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శులుగా వంక మోహన్ సాయి, దొంతుకుర్తి సాయిబాబా నియమించినట్టు తెలిపారు.వారికి బిజెపి ప్రశిక్షణ జిల్లా కన్వీనర్ ఈతకోట తాతాజీ, పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీను, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచుమర్తి నాగేశ్వరరావు,యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింధు పైడికొండల, యువమోర్చ జిల్లా అధ్యక్షులు పత్స గోపాలకృష్ణ, జాతీయ కౌన్సిల్ మాజీ సభ్యులు కర్రి ప్రభాకర బాలాజీ,ప్రశిక్షణ ఇంచార్జీలు నరిసే సోమేశ్వరరావు, గట్టిం మాణిక్యాలరావు, పాటే నాగేశ్వరరావు, ఎస్టీ మోర్చా రాష్ట్ర నాయకులు సింగం జగపతి రామయ్య,బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి చిట్యాల రాంబాబు, కో కన్వీనర్ రామగాని సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పడాల కావ్యరెడ్డి, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## జె.ఎన్.టి.యు కాకినాడ యూనివర్సిటీ హ్యాండ్‌బాల్ జట్టుకు ఎంపికయ్యన శశి విద్యార్థులు




**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మార్చి 16.** శశి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇంజినీరింగ్ ( సైట్ ), తాడేపల్లిగూడెం విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ చాటుతున్నారు. కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థులు ఎం. భావ్య శ్రీ, టి. అఖిల, ఎం. లహరి జె.ఎన్.టి.యు కాకినాడ యూనివర్సిటీ హ్యాండ్‌బాల్ జట్టుకు ఎంపికయ్యారు. వారు సౌత్ జోన్ ఇంటర్ హ్యాండ్బాల్ టోర్నమెంట్ 2026 లో జేఎన్‌టీయూకే తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ పోటీలు మహాత్మా గాంధీ యూనివర్సిటీ కొట్టాయం లో మార్చి 22 నుండి 26 వరకు జరగనున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులను శశి విద్యాసంస్థల వైస్ చైర్మన్ శ్రీ మేకా నరేంద్ర కృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మహమ్మద్ ఇస్మాయిల్, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డా. టి.వి. సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఫిజికల్ డైరెక్టర్ కుంకుటేశ్వరరావు అభినందించి, జాతీయ స్థాయి పోటీల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ విజయంపై కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## అమరజీవికి ఘన నివాళులు అర్పించిన శ్రీ ఆర్యవైశ్య సంఘం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. మార్చి 16.** అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి పురస్కరించుకుని నేడు స్థానిక ఏలూరు రోడ్ లోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆడిటోరియం వద్ద గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి శ్రీ ఆర్యవైశ్య సంఘం మరియు వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శ్రీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొర్లపర రాము మాట్లాడుతూ రాష్ట్ర ఉన్నతికి పాటుపడి అసువులు బాసిన పొట్టి శ్రీరాములు ను కీర్తించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం వారు 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని 6.8 ఎకరాల్లో స్మృతి వనాన్ని ఏర్పాటు చేయడం చాలా గర్వకారణం అని కోటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి నున్న సుందరరావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం కోసం 58 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి భాషా సంయుక్త రాష్ట్రాలన్నీ ఏ భాష మాట్లాడేవారు ఆ రాష్ట్రం ఒక్కటిగా ఉండాలని ఆకాంక్షించారు. హరిజనులకు దేవాలయ ప్రవేశం కల్పించాలని, వితంతువులకు పునర్వివాహం చేయాలని పోరాటాలు చేశారు. ఆ మహనీయులు భారత స్వతంత్ర ఉద్యమంలో గాంధీజీ చేసే పోరాటానికి ఆకర్షితులై ఉన్న ఉద్యోగాన్ని రాజీనామా చేసి ఆస్తులన్నీ తల్లిదండ్రులకు అన్నదమ్ములకు ఇచ్చేసి సబర్మతి ఆశ్రమంలో గాంధీజీ ఉద్యమాలకు తోడుగా ఉంటూ ఉప్పు సత్యాగ్రహం క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని పలుమార్లు జైలు శిక్ష అనుభవించరని ఆయన సేవలను కొనియాడారు. 1952 అక్టోబర్ 19వ తేదీనుండి డిసెంబర్ 15వ తేదీ రాత్రి 11:25 నిమిషాలకు వరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆసువులు బాసినారని అనంతరం అప్పటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ డిసెంబర్ 19వ తేదీన ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రకటించడం జరిగింది . ఈ కార్యక్రమంలో శ్రీ ఆర్యవైశ్య సంఘం పూర్వాధ్యక్షులు పేరురీ కాశయ్య , మండవల్లి నాగేంద్రరావు, శ్రీ ఆర్యవైశ్య సంఘం ట్రెజరర్ బోగవల్లి రమేష్, ఆలయ సెక్రటరీ వాసవి క్లబ్ అధ్యక్షులు ఆలపాటి చిన్న, ఆలపాటి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు పెనుగొండ శ్రీను, పాబోలు రాజగోపాలం, చలంచర్ల సుబ్రహ్మణ్యం జాయింట్ సెక్రెటరీ హనుమంతు డైరెక్టర్లు పులవర్తి రాంపండు, చలంచర్ల వెంకన్న బాబు, విఆర్ గుప్తా, పొన్నగంటి వెంకట్రామయ్య, పెరుమాళ్ళ వెంకటరత్నం, శేషు, కాజా సత్యనారాయణ నున్న నాని సమయమంతుల వైకుంఠం వాసవి క్లబ్ సెక్రటరీ ముత్త శ్రీధర్, పులవర్తి ప్రశాంత్ వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు సునీత, ట్రెజరర్ భోగవిల్లి శ్యామల పూర్వాధ్యక్షురాలు నున్న శ్రీ నాగలక్ష్మి ఆలపాటి అచ్యుత లక్ష్మి .స్వర్ణకాంతి తదితరులు పాల్గొన్నారు

## రైతుల ఉజ్వల భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది





- రైతు మోముల్లో చిరునవ్వే ప్రభుత్వ లక్ష్యం
- ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ మార్చి 16 :** రైతుల మోముల్లో చిరునవ్వు చిందించడం ప్రభుత్వ ధ్యేయమని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ మిరియాల శిరీషాదేవి పేర్కొన్నారు. రంపచోడవరం మండలం తామరపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన "రైతన్న మీకోసం -- వారోత్సవాలు" కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేకు కూటమి నాయకులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె ఇంటింటికీ వెళ్లి రైతుల సమస్యలు, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఇటీవల రైతులకు అందించిన అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్ నిధులు అందరికీ చేరాయా అనే విషయాన్ని పరిశీలించారు. బ్యాంకు ఖాతాల్లో నగదు జమ కాలేదని ఎవరికైనా ఉంటే వెంటనే వ్యవసాయ శాఖ సిబ్బంది లేదా సచివాలయాన్ని సంప్రదించాలని సూచించారు.రైతులకు సాగునీటి నిర్వహణ పద్ధతులు, లాభదాయక వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించారు. బిందు సేద్యానికి ప్రభుత్వం 90 శాతం సబ్సిడీ అందిస్తున్నదని తెలిపారు. వ్యవసాయ శాఖ రైతులను ఆధునిక, లాభదాయక వ్యవసాయ పద్ధతులపై నిరంతరం చైతన్యపరచాలని సూచించారు.ప్రకృతి వ్యవసాయానికి రాష్ట్రంలో విస్తృత ప్రోత్సాహం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని 4,116 గ్రామపంచాయతీల్లో సుమారు 5.24 లక్షల హెక్టార్లలో 11.29 లక్షల మంది రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని పాటిస్తున్నారని తెలిపారు. ఆరోగ్యకరమైన సమాజం కోసం ఆరోగ్యకరమైన పంటలు అవసరమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ పథకం ద్వారా ప్రకృతి వ్యవసాయాన్ని మరింత విస్తృతంగా ప్రోత్సహించాలని సూచించారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో వ్యవసాయ రంగం కీలక పాత్ర పోషిస్తున్నదని, రైతుల సంక్షేమానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పలు పథకాలు అమలు చేస్తున్నాయని తెలిపారు.

### విద్యార్థులకు గుణాత్మక విద్య అవసరం

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి తామరపల్లి గ్రామంలోని గిరిజన సంక్షేమ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు అందుతున్న విద్యా బోధనపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు మంచి చదువుతో పాటు మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ లోతా లక్ష్మణరావు, నియోజకవర్గ ఎస్టీ విభాగం అధ్యక్షుడు పండా చెల్లన్నదొర (బాబీ), ప్రధాన కార్యదర్శి కోసు నాగన్నదొర, క్లస్టర్ ఇన్‌చార్జ్ కారం సింహాచలం, సీతపల్లి దేవస్థానం చైర్మన్ కుంజం బాపన్నదొర, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రకృతి వ్యవసాయ విభాగం అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చుట్టల కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

* సిగర్ మజ్దూర్ యూనియన్ విజ్ఞప్తి




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 16:** చుట్టల కార్మికులకు ఇళ్లస్థలాలు , ఇల్లు కట్టించి ఇవ్వాలని ది రాజమండ్రి సిగర్ మజ్దూర్ యూనియన్ ఐదవ మహాసభ సందర్భంగా సమావేశం ప్రభుత్వాన్నినికి విజ్ఞప్తి చేసింది.

డి రాజమండ్రి మజ్దూర్ యూనియన్ ఐదవ మహాసభ యూనియన్ అధ్యక్షులు మహింతి లక్ష్మణరావు అధ్యక్షతన జరిగింది. ముందుగా ఇటీవల మరణించిన సభ్యులకు యూనియన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొల్లి సూరప్పారావు ,కప్పు నాగిరెడ్డి సత్యనారాయణ, రాజమండ్రి పొగాకు వర్తకుల సంఘం కార్యదర్శి వారణాసి గంగాధర తుమ్మల లింగమూర్తి తోట అప్పారావు, యుద్ధం మృత్యుంజయ డు మృతికి నివాళులర్పించింది. ఈ సమావేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ నగర కార్యదర్శి కొండలరావు జట్లు లేబర్ యూనియన్ ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కొండ్రపు రాంబాబు పాల్గొన్నారు. సిగార్ వర్కర్స్ సమస్యల పరిష్కారాన్ని పనిచేయాలని మాట్లాడారు. యూనియన్ నూతన నాయకత్వానికి శుభాకాంక్షలు తెలియజేశారు. యూనియన్ కార్యదర్శి అల్లు శ్రీను, వర్కింగ్ కార్యదర్శి కప్పల ముత్యం, సీనియర్ సిగార్ యూనియన్ నాయకులు బాల ఉన్నారు. ఈ సందర్భంగా యూనియన్ కు సేవలందించిన శంకర్ రావు కి ఘనంగా సభ్యులు సత్కరించారు. ఈ సందర్భంగా విశాఖ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ఎన్ వి ఎస్ మూర్తి ప్రజలకు బ్యాంకు సేవలు వివరించారు. సభ అనంతరం నూతన కమిటీని మహంతి లక్ష్మణరావు తిరిగి అధ్యక్షునిగా ఉపాధ్యక్షులుగా దుర్గ, ప్రధాన కార్యదర్శిగా అల్లు శ్రీను, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కప్పల ముత్యం, సహాయ కార్యదర్శిగా శోభన్ బాబు, కోశాధికారిగా వెంకట్రావ కమిటీ సభ్యులుగా అర్జున్ రావు, పంచికట్ల సత్యనారాయణ, సిమ్మ హైమావతి హైమావతి కొత్త సుశీల వై కప్పల ముత్యం, నాగమణి గుమ్మడి ఆదిలక్ష్మి నవరోతి రాజ్యలక్ష్మి కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు

## కార్పొరేషన్ వాహనాలన్నీ కండిషన్ లో ఉంచాలి




కమిషనర్ రాహుల్ మీనా

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 16:**క్వారీ మార్కెట్ లోని నగరపాలక సంస్థకు చెందిన వెహికల్ యార్డును సోమవారం కమిషనర్ రాహుల్ మీనా సందర్శించారు. ఈ సందర్భంగా యార్డులో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు, మూవ్‌మెంట్ రిజిస్టర్ ను పరిశీలించారు. ప్రస్తుతం ఎన్ని వాహనాలు వినియోగంలో ఉన్నది.? ఎంత మంది డ్రైవర్లు అందుబాటులో ఉన్నారో.? వివరాలు అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య నిర్వహణకు సంబంధించి అందుబాటులో ఉన్న పరికరాలు, డివిజన్లకు సరఫరా చేస్తున్నది, అందుబాటులో గల స్టాక్.. రికార్డు ప్రకారముగా ఉన్నదా లేదా..? పరిశీలించారు. చెత్త సేకరణకు వినియోగించు వాహనములను డివిజన్ లకు కేటాయించు విషయంలో ఎటువంటి ఇబ్బంది కలగకుండా, వాహనముల కండిషన్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. ఏ చిన్న రిపేర్ వచ్చినా వెంటనే వాటికి మరమ్మత్తులు చేపట్టాలన్నారు. ప్రస్తుతం 3 స్వీపింగ్ మెషిన్లు వినియోగంలో ఉన్నట్లు సిబ్బంది వివరించగా, మిగిలిన రెండింటికి కూడా మరమ్మత్తులు చేపట్టి అందుబాటులోకి తీసుకురావాలని కమిషనర్ ఆదేశించారు. ప్రతిఒక్కరు సమయపాలన పాటిస్తూ, వారికి కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వహించాలన్నారు. ఆయన వెంట ఎంహెచ్ఓ వినూత్న, శానిటరీ సూపర్ వైజర్ శ్రీనివాస్, ఇతర సిబ్బంది ఉన్నారు.

## అన్నా క్యాంటీన్ ను తనిఖీ చేసిన కమిషనర్ రాహుల్ మీనా



**రాజమహేంద్రవరం, పెన్ పవర్ మార్చి 16:**పేదల కోసం అందించే ఆహారం నాణ్యతలో లోటుపాట్లు ఉండకూడదని కమిషనర్ రాహుల్ మీనా సూచించారు. సోమవారం క్వారీ మార్కెట్ జంక్షన్ లోని అన్నా క్యాంటీన్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. భోజన పదార్థాలు రుచిపై అక్కడికి వచ్చిన వారిని ఆరా తీశారు. ప్రజలకు ఐదు రూపాయలకే నాణ్యమైన, పోషకాలతో కూడిన ఆహార పదార్థాలు అందించేలా ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసిందని తెలిపారు. అన్న కాంటీన్లను శుభ్రంగా ఉంచుకోవాలని, నిర్ణీత సమయంలో ఆహార పదార్థాలు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. మెనూ ప్రకారమే భోజన పదార్థాలు ఉండేలా చూడాలని సిబ్బందికి సూచించారు. క్యాంటీన్ల పరిసరాలలో స్వచ్ఛత, టోకెన్ కౌంటర్, డైనింగ్ ఏరియా, చేతులు శుభ్రం చేసుకునే ప్రదేశం, టాయిలెట్లు తదితర సౌకర్యాలను పరిశీలించారు. ఆర్వో వాటర్ ఫిల్టర్ ను క్రమం తప్పకుండా శుభ్రపరచాలని పాత్రలు, ప్లేట్లను వేడి నీటితోనే కడగాలన్నారు. ప్రజలు తమ సూచనలు క్యాంటీన్ లో ఏర్పాటు చేసిన క్యూ ఆర్ కోడ్ ద్వారా నేరుగా తెలియజేయవచ్చన్నారు. ప్రతిరోజూ అన్న క్యాంటీన్లను పరిశీలించి, ఏ మరమ్మతులు ఉన్నా వెంటనే చేయించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలు కూడా భోజన అనంతరం వ్యర్థాలను బిన్ లలో వేయవలసిందిగా సూచించారు.

## అమరజీవి పొట్టి. శ్రీరాములు కి ఘన నివాళులు..





**అడ్డతీగల,పెన్ పవర్, మార్చ్ 16:** అడ్డతీగల మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో సోమవారంఅమరజీవి పొట్టి. శ్రీరాములు 125వ జయంతిని పురస్కరించుకొని, అడ్డతీగల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎం.పీ.డీ.వో కుమార్ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి. శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అమరజీవి పొట్టి.శ్రీరాములు త్యాగం నుండే ఆధునిక తెలుగు చరిత్ర ఉద్భవించింది అని, భాషా ప్రయుక్త రాష్ట్రం కోసం ఆయన 58 రోజుల పాటు సాగించిన ఆమరణ నిరాహార దీక్ష అద్వితీయం అని, దేశం కోసం తన ప్రాణాలను పణంగా పెట్టిన మహనీయుడు అని కేవలం తెలుగు రాష్ట్రం కోసమే కాకుండా సమాజం లోని బలహీన వర్గాల హక్కుల కోసం కూడా ఆయన నిరంతరం పోరాడరని, తెలుగు జాతి గర్వించదగ్గ అంకిత భావం పొట్టి. శ్రీరాములు సొంతమని, ఆయన ఆశయాలు స్ఫూర్తిగా యువత తీసుకోవాలని మరియు చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఆయన త్యాగాన్ని స్మరించుకోవడం ప్రతి తెలుగు వాడి బాధ్యత అని ఎంపీడీవో కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిబ్బంది పాల్గొన్నారు . అలాగే అడ్డతీగల స్థానిక గాంధీ సెంటర్లో కాంగ్రెస్ కార్యదర్శి దంగేటి. సత్తిబాబు ఆధ్వర్యంలో పొట్టి. శ్రీరాములు జయంతి వేడుకలు నిర్వహించారు. పొట్టి. శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం, దంగేటి మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మగౌరవం కోసం ప్రాణత్యాగం చేసిన త్యాగధనుడు అమరజీవి పొట్టి. శ్రీరాములు అన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కొరకై ఆమరణ నిరాహార దీక్ష చేసి అసువులు బాసిన మహనీయుడు పొట్టి. శ్రీరాములు అని ఆర్యవైశ్య నాయకులు కొని ఆడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు కాళ్ళ. లక్ష్మణ్,దేవత. కృష్ణ,మాజీ సర్పంచ్ పువ్వారాగం,కడలి. రాంపండు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి. మాజీ మంత్రి వనిత.



**గోపాలపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 16.** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ మంత్రి తానేటి వనిత సూచించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం స్థానిక కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. పార్టీ మండల శాఖ అధ్యక్షులు వెలగా శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో వనిత మాట్లాడారు. నాయకులు కార్యకర్తలు రెట్టించిన ఉత్సాహంతో పనిచేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరు ప్రజల్లో ఉంటూ వారిని చైతన్యవంతం చేస్తూ మేమున్నాము మీకు అండగా అనే భరోసా ఇవ్వాలన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లవలసిన బాధ్యత నాయకులదే అన్నారు. ప్రజా ప్రతినిధులు, పార్టీ పదవులు పొందిన నాయకులు రెట్టించడం ఉత్సాహంతో కష్టించి పనిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాలకు చెందిన నాయకులు కూసం రామ్మోహన్ రెడ్డి, ముల్లంగి శ్యాంసుందర్ రెడ్డి, సాలి వేణు, దుగ్గిరాల రమేష్ బాబు, ఎస్.కె ఖాదర్ వల్లి, జజ్జవరపు అన్నవరం, పోతిరెడ్డి నాగరాజు, ముల్లంగి శ్రీనివాసరెడ్డి, ఎస్.కె మస్తాన్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు జాతిరత్నం పొట్టి శ్రీరాములు: ఎమ్మెల్యే బొలిశెట్టి.




**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మార్చి 16:** తెలుగువారి ఆత్మగౌరవం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనుడు పొట్టి శ్రీరాములు చిరస్మరణీయు లని, ఆయన కీర్తి అజరామరమని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతిని స్థానిక ఎమ్మెల్యే విడిది కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఎలాంటి గుర్తింపు, అభివృద్ధి లేకుండా వెనకబడి ఉన్న తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆమరణ నిరాహారదీక్ష చేసి, తెలుగుజాతిని ఉద్ధరించిన మహనీయుడని కీర్తించారు. ఆయన చేసిన అసాధారణ త్యాగం తెలుగు ప్రజల గుండెల్లో తరతరాలు నిలిచి ఉంటుందని అన్నారు. తెలుగు భాషకు, తెలుగువారి భావజాలానికి జాతీయస్థాయిలో గుర్తింపు రావాలని, తెలుగుజాతి అభ్యుదయానికి ప్రత్యేక రాష్ట్రం సాధించాలని ఆయన చేసిన ఉద్యమం స్ఫూర్తిదాయకమని అన్నారు. వ్యక్తిగత స్వార్థం లేకుండా ప్రజల కోసం,తెలుగు జాతి కోసం ఆయన చేసిన ఉద్యమం తెలుగువారి కీర్తిని దేశానికి చాటి చెప్పిందని అన్నారు. మన భాష,మన సంస్కృతి, స్వాభిమానాన్ని రక్షించుకుంటూ ఆయన ఆశయాలను సాధించాలనే సంకల్పంతో మనం ముందుకు సాగాలని అన్నారు. అత్యున్నత రాజకీయ లక్ష్యంతో, త్యాగానికి ప్రతీకగా నిలిచిన పొట్టి శ్రీరాములు చూపిన మార్గాన్ని నేటి తరం అనుసరించాలని అన్నారు. నిస్వార్థంగా ప్రజాసేవ ఎలా చేయాలో ఆచరించి చూపిన ధన్యజీవి పొట్టి శ్రీరాములు అడుగుజాడల్లో కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసర్ బి మల్లికార్జున్ వర్తనపల్లి కాశి, పాలూరి వెంకటేశ్వరరావు, పుల్లా బాబి, మద్దాల మణికుమార్, గట్టం నాని, నల్లగంచి రాంబాబు, అడ్డగర్ల సురేష్, సూర్పనేని శ్రీను, పరిమి సురేష్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మంచినీటి పైప్ లైన్ వేసి పూడ్చటం మరిచారు...

* ఇంటి ముందు గోతులు
* ప్రజలకు ఇబ్బందులు
* మంచినీటి సమస్యతో బీసీ కాలనీ ప్రజలు





**కూనవరం,పెన్ పవర్,మార్చి 16.**మంచినీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడకూడదని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న మంచినీటి సమస్య సమస్యగానే ఉంది.కూనవరం మండలంలోని టేకులబోరు గ్రామం బిసి కాలనీ ప్రజలు త్రాగునీటి సమస్యతో ఇబ్బందులకు గురవుతున్నారు. శబరి,గోదావరి రెండు జీవ నదులు ఉన్న నీటి ఎదడి లేకుండా పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారని బీసీ కాలనీ ప్రజలు అంటున్నారు.టేకులబోరు బీసీ కాలనీలో మంచినీటి పైప్ లైన్ కోసం సుమారు 4లక్షల50 వేలుతో వేస్తున్న పైప్ లైన్ కు ప్రోక్లైన్ తో 7 రోజులు క్రితం గోతులు తీసి పైపు వేసి వదిలేశారు.గోతులు ఉండడంతో అటుగా వెళుతున్న వాహనదారులు,ఇంటి ముందు గోతులు ఉండడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. మంచినీటి పైప్ లైన్ కు 3అడుగుల గొయ్యి తీయాల్సి ఉండగా అడుగు లోతు గొయ్యి తీసి పైపులు వేస్తున్నారు.త్రాగునీటి సమస్య లేకుండా అధికారులు చేయాలని, తక్షణమే తీసిన గోతులను పూడ్చి ఇంటింటికి త్రాగునీటి కలెక్షన్ ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

## పలువురిని పరామర్శించిన మాజీ మంత్రి తోట నరసింహం.



**గోకవరం పెన్ పవర్ మార్చి 16 :--** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తోట నరసింహం సోమవారం గోకవరం మండలంలోని పలువురిని పరామర్శించారు.ప్రముఖ పాత్రికేయుడు రాజ్ న్యూస్ టీవీ ఛానల్ రిపోర్టర్ తల్లి ప్రముఖ వైద్యులు కరాసు లక్ష్మణరావు భార్య అయిన కరాసు సూర్య కుమారి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు,వారి కుటుంబ సభ్యులను గోకవరంలో హై స్కూల్ రోడ్ లో ఉన్న తన ఇంటికి వెళ్లి మాజీ మంత్రి తోట నరసింహం పరామర్శించారు. అనంతరం గోకవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రౌతుపండు గుండెపోటు గురై మృతి చెందగా స్థానిక కరెంట్ ఆఫీస్ సమీపంలో ఉన్న రౌతు పండు ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట గోకవరం మండలంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

## డ్రోన్ కెమెరాలతో కోడిపందాలు, జూదంపై పోలీసుల ప్రత్యేక నిఘా



**గంగవరం, పెన్ పవర్, మార్చి 16:**పోలవరం జిల్లా గంగవరం పోలీస్ స్టేషన్ పరిధిలో కోడిపందాలు, పేకాట మరియు ఇతర జూద కార్యకలాపాలను అరికట్టేందుకు పోలీసులు డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.సోమవారం మధ్యాహ్నం సుమారు 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు అడ్డతీగల సీఐ బి. నరసింహమూర్తి, గంగవరం ఎస్ఐ వెంకయ్య ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది గంగవరం మండలంలోని మొల్లేరు, ఆర్డీ పురం, బీఎస్ఆర్ పట్నం, పిడతమామిడి గ్రామాల పరిసర ప్రాంతాల్లోని పొలాలు మరియు అటవీ ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో గాలింపు నిర్వహించారు.ఈ సందర్భంగా కోడిపందాలు, పేకాట, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయా అనే అంశంపై ప్రత్యేకంగా పరిశీలించారు. గంగవరం పోలీస్ స్టేషన్ పరిధిలో కోడిపందాలు, పేకాట, నాటుసారా తయారీ వంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## నూతన పోలవరం జిల్లాకు రెగ్యులర్ అధికారుల నియామకం చేయాలి

- ఏజెన్సీ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక ప్రకటించాలి
- సిపిఎం ప్రాంతీయ కమిటీ కన్వీనర్ వాణిశ్రీ



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, మార్చి 16 :** నూతనంగా ఏర్పాటు చేసిన పోలవరం జిల్లా కేవలం కాగితాలకే పరిమితం కాకుండా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి దోహదపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఎం ప్రాంతీయ కమిటీ కన్వీనర్ మట్ల వాణిశ్రీ డిమాండ్ చేశారు. జిల్లా ప్రకటించి నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటికీ పూర్తిస్థాయి పాలన ప్రారంభం కాకపోవడం గిరిజన ప్రజల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధిపై అనుమానాలు కలిగిస్తున్నదని ఆమె పేర్కొన్నారు.జిల్లాలో ఇన్‌ఛార్జ్ పాలనతో పనులు సక్రమంగా సాగవని, తక్షణమే రెగ్యులర్ కలెక్టర్, ఎస్పీతో పాటు అన్ని శాఖలకు సంబంధించిన జిల్లా స్థాయి అధికారులను ప్రభుత్వం నియమించాలని ఆమె కోరారు. పూర్తి స్థాయి యంత్రాంగం అందుబాటులో లేకపోవడం వల్ల ముఖ్యంగా గిరిజన ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం రోజులు తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని తెలిపారు.పోలవరం జిల్లా మెజారిటీ భాగం ఏజెన్సీ ప్రాంతం కావడంతో అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక వ్యూహంతో ముందుకు రావాలని ఆమె సూచించారు. మారుమూల గిరిజన గ్రామాలకు నాణ్యమైన రహదారులు, రవాణా సౌకర్యాలు కల్పించాలని, రోడ్డు సౌకర్యం లేని గ్రామాలకు వెంటనే రహదారులు నిర్మించాలని డిమాండ్ చేశారు. అలాగే మధ్యలో ఆగిపోయిన రహదారి పనులను తక్షణమే పూర్తి చేయాలని కోరారు.జిల్లా కేంద్రంలో అత్యాధునిక మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేసి గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, గిరిజన గూడల్లో మొబైల్ మెడికల్ యూనిట్లను పెంచాలని ఆమె సూచించారు. ఐటిడిఏ పరిధిలోని పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు ఉన్నత విద్య కోసం రంపచోడవరం జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల, గిరిజన లా కళాశాల, ఇంజినీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని ఆమె కోరారు.పోలవరం ప్రాజెక్టు కారణంగా ఇళ్లు, భూములు కోల్పోయిన గిరిజనులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని, సాగుభూమి మరియు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు కోసం త్యాగం చేస్తున్న ప్రతి నిర్వాసిత కుటుంబానికి ఉద్యోగం ఇవ్వాలని ఆమె పేర్కొన్నారు.అటవీ ఉత్పత్తులపై గిరిజనులకు పూర్తి హక్కులు కల్పించి కనీస మద్దతు ధరతో కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. జిల్లా ప్రకటించడమే కాకుండా తక్షణమే బడ్జెట్ కేటాయించి అధికారులను నియమించి అభివృద్ధి పనులను ప్రారంభించాలని, లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో గిరిజనులను ఏకం చేసి పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన సీఐ




**జీలుగుమిల్లి, పెన్ పవర్, మార్చి 16;** వేసవికాలంలో ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని జీలుగుమిల్లి సీఐ బి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం జీలుగుమిల్లిలో హై స్కూల్ ఎదురుగా ఉన్న శ్రీ జగదంబ తల్లి ట్రాలీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఎస్సై వి క్రాంతి కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ చిట్లూరి పుల్లారావు, దారా మనోజ్, గడ్డం జనార్దన్, రాము, నాగరాజు, శ్రీను, రవీంద్ర, నరసింహ, గోపి, ఆనంద్, వీరబాబు, చిరంజీవి ,దేవుడు శ్రీను, సత్యనారాయణ, తదితర సభ్యులు పాల్గొన్నారు.


## అటవీశాఖ వరస దాడులు.... పట్టుబడుతున్న కలప తరలిస్తున్న వాహనాలు



అక్రమ రవాణా చేస్తున్న వారిని తప్పిస్తున్నారా తప్పుకుంటున్నారా....???



**గోకవరం పెన్ పవర్ మార్చి 16** :-ఇటీవల ఇందుకూరు రేంజ్ పరిధిలో అటవీశాఖ అధికారులు దాడులు ముమ్మరం చేశారు.దీనితో అక్రమ కలప వ్యాపారస్తులు కొత్త పుంతలు తొక్కుతున్నారు ముందస్తు సమాచారంతో తప్పుకుంటున్నారా అనేది పర్యావరణ పరిరక్షణ ప్రేమికులు పలువురు సామాజిక వేత్తల్లో మిగిలి ఉన్న ప్రశ్నగా ఉంది..గత 20 రోజులుగా ఇంటిగుట్టు రచ్చకెక్కింది ఒకరిపై ఒకరు నిందలు వేసు కుంటూ ఇద్దరు నకిలీ విలేకరులతో పంచాయతీలు నిర్వహించారు ఈ వ్యవహారం కాస్త చిలికి చిలికి గాలివానై ఉన్నతాధికారులు జోక్యం చేసుకునేలోపే ఎలాంటి అక్రమ కలప రవాణా జరిగిన ఉపేక్షించేది లేదంటూ తన సిబ్బందికి హెచ్చరికలు జారీ చేయడం తో అప్రమత్తమైన సిబ్బంది గత కొంత కాలంగా అక్రమ కలప రవాణా చేస్తున్న నాలుగు వాహనాలపై కేసులు నమోదు చేసి గోకవరంలో ఉన్న ఇందుకూరు రేంజ్ కార్యాలయానికి తరలించారు. ఇది ఎలా ఉండగా రైతులు తమ పంట పొలాలకు ఎదురు బొంగులను నరికి ట్రాక్టర్ పై తరలిస్తుండడంతో చిన్నారి గండి సమీపంలో ఒక ట్రాక్టర్ తో సహా కలపను స్వాధీనం చేసుకుని గోకవరంలోని కార్యాలయానికి తరలించి కేసు నమోదు చేశారు ఇది నమోదు చేసి రెండు రోజులు గడవకుండా మరొక బొలోరో వాహనంతో రమణయ్యపేట సమీప నుండి ఇదే మాదిరి ఎదురు కర్రల తరలిస్తున్న మరో వాహనాన్ని పట్టుకుని కార్యాలయానికి తరలించి కేసులు నమోదు చేశారు. ఇంతవరకు బాగానే ఉన్నా దేవి పట్నం అటవీ ప్రాంతం నుండి విచ్చలవిడిగా కలప పొగాకు బేరన్ లకు కోరుకొండ సీతానగరం మండలాల్లో పరిసర ప్రాంతాల కు తరలి పోతున్న సంబంధిత ప్రాంత అటవీశాఖ అధికారులు ఎందుకు అంత ఉదాసీనతగా వ్యవహరిస్తున్నారనేది ఉన్నతాధికారులే తేల్చాలని పలువురు ముక్తకంఠంతో కోరుతున్నారు. గత వారం రోజులుగా రెండే వాహనాలు ఎదురు కర్రలు తరలిస్తూ దొరకడం పట్ల అక్రమ కలప రవాణా చేస్తున్న వాహన దారులు తమ వ్యాపార సామ్రాజ్యాన్ని నిరంతరం యదేచ్ఛగా కొనసాగిస్తున్న వారికి ముందస్తు సమాచారం ఇచ్చి తప్పిస్తున్నారా...? లేక వారే కొత్త దారులు వెతుక్కుని అధికారులకు కనిపించకుండా తప్పుకుంటున్నారా...?అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రతి ఏటా సుమారు రెండు కోట్ల రూపాయల విలువ చేసే కలప అక్రమ మార్గంలో దేవీపట్నం మండలం పరిధిలో ఉన్న అటవీ ప్రాంతం నుంచి స్మగ్లర్ల ద్వారా తరలిపోతున్న దానికి తగ్గట్టుగా కనీసం 30 నుంచి 50 లక్షల రూపాయలు కేసుల రూపంలో కూడా రాబట్టిన సందర్భాల్లో లేకపోవడంతో ఏమి జరుగుతుందనే ప్రశ్న స్థానికుల్లో వ్యక్తం అవుతుంది. ఇప్పటికైనా కలప స్మగ్లింగ్ లో పట్టుబడుతున్న వాహనాలను పై ఎన్ని కేసులు ఉన్నాయో పరిశీలించి పీడీ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేసి పూర్తిస్థాయిలో ఈ వాహనాలు సీజ్ చేయడమే కాకుండా సంబంధిత ఓనర్లను కూడా కటకటాల వెనక్కి పంపాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పలువురు ఉన్నతాధికారులను కోరు తున్నారు.




## వైద్య ఆరోగ్య అధికారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కమిటీ ఎస్సీ హాస్టల్ ను తనిఖీ



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 16:**జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అన్ని లైన్ శాఖల అధికారులతో కూడిన సంయుక్త తనిఖీ కమిటీ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎస్సీ హాస్టల్ ను సందర్శించి తనిఖీ నిర్వహించింది.

ఈ సందర్భంగా విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి, హాస్టల్ పరిసరాల పరిశుభ్రత, వసతి సదుపాయాలు, తాగునీటి సరఫరా , నీటి నాణ్యత, వంటశాల పరిశు భ్రత , ఆహార భద్రత ప్రమాణాలు, రేబీస్ , కుక్క కాటు నివారణపై అవగాహన, పారిశుద్ధ్యం దోమల నియంత్రణ చర్యలు వంటి అంశాలను పరిశీలించారు. హాస్టల్ సిబ్బంది , విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సదుపాయాలు, ఆరోగ్య పరిశుభ్రత ప్రమాణాల అమలు గురించి వివరాలు తెలుసుకున్నారు.ఈ సంయుక్త తనిఖీలో పశు సంవర్ధక శాఖ, బీసీ సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, ఆహార శాఖ విద్యా శాఖ అధికా రులతో పాటు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.విద్యార్థుల ఆరోగ్యం భద్రత దృష్ట్యా పరిశుభ్రత, సురక్షిత తాగునీరు, నాణ్యమైన ఆహారం నివారణాత్మక ఆరోగ్య చర్యలు తప్పనిసరిగా పాటించాలని అధికారులకు సూచించారు

## విశ్వ జనని ఉగాది పురస్కారం అందుకున్న డా జొన్నకూటి



**తాళ్లపూడి, పెన్ పవర్, మార్చి 16:**మండలంలోని పైడిమెట్ట గ్రామానికి చెందిన కవి, రచయిత, జర్నలిస్ట్, ప్రచురణ కర్త, ఉపాధ్యాయుడు, సామాజిక సేవా కార్యకర్త డా జొన్నకూటి ప్రమోద్ కుమార్ విశ్వ జనని ఉగాది పురస్కారం అందుకున్నారు. విజయవాడ లోని సాయి తేజ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఉగాది పురస్కార ప్రధానం వేడుకల్లో ప్రమోద్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. విశ్వ జనని అధ్యక్షులు బొగ్గారపు బ్రహ్మానందం ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి వివిధ రంగాలలో తమ సేవలను అందిస్తున్న దాదాపు 70 మందికి ఈ పురస్కారాలను అందచేశారు.

## చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన రాష్ట్ర కాయకల్ప బృందం






**చింతూరు, పెన్ పవర్ మార్చి 16:**చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిని రాష్ట్ర కాయకల్ప టీమ్ సోమవారం సందర్శించింది. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అమలు చేస్తున్న శానిటేషన్ విధానం, రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోటిరెడ్డి వద్ద నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత, వార్డుల నిర్వహణ, రోగులకు అందుతున్న సౌకర్యాలను టీమ్ సభ్యులు పరిశీలించారు. అలాగే నవజాత శిశు కేంద్రం మరియు డయాలసిస్ సెంటర్‌ను సందర్శించి అక్కడ అందిస్తున్న వైద్య సేవలు, పరికరాల వినియోగం, సిబ్బంది సేవలపై వివరాలు సేకరించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు డాక్టర్లు, సిబ్బంది చేస్తున్న కృషిని కాయకల్ప బృందం అభినందించింది. ఆసుపత్రి నిర్వహణపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ పిపిఎం కోఆర్డినేటర్ (టీబీ) శ్రీమతి సింగంపల్లి అరుణకుమారి, డిస్ట్రిక్ట్ క్వాలిటీ అస్యూరెన్స్ కన్సల్టెంట్ శ్రీమతి సబితా సుధా లలితా, సూపరింటెండెంట్ డాక్టర్ కోటిరెడ్డి, ఆసుపత్రి వైద్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటి పన్ను వంద శాతం వసూల్ చేయాలి



**కూనవరం,పెన్ పవర్,మార్చి 16.**ఇంటి పన్ను వసూలు చేయడంలో కూనవరం మేజర్ పంచాయతీ అధికారులు వెనకబడ్డారని,పన్నులు వసూలు చేయడంలో అధికారులు వేగవంతం చేయాలని పోలవరం డివిజనల్ పంచాయతీ అధికారి పి జి రామకృష్ణ అన్నారు.కూనవరం మండలంలో పర్యటించిన ఆయన మండలంలో అన్ని పంచాయతీలలోని సంబంధిత అధికారులు ఇంటి పన్నులు 100 శాతం తప్పకుండా వసూలు చేయాలని పర్యటనలో భాగంగా అధికారులకు సూచించారు.ప్రజలు విధిగా ఇంటి పన్నులు చెల్లించి పంచాయతి సిబ్బందికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ లు ఎంవివిఎస్ జగన్నాధరావు, డిప్యూటీ ఎంపీడీవో (జిఎస్ డబ్ల్యూ ఎస్) ప్రసాద్,మండలంలోని పంచాయతి కార్యదర్శులు అందరూ పాల్గొన్నారు.

# మండలంలో ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలు




**గంగవరం, పెన్ పవర్, మార్చి 16:**మండలంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయని ఎగ్జామ్స్ స్పెషల్ ఆఫీసర్, మండల వ్యవసాయ అధికారి కె. విశ్వనాథ్ తెలిపారు. మండలంలోని మోహనపురం, గంగవరం, టేకులవీధి, కొత్తడా, వేములోవ, నల్లగొండ గ్రామాల్లోని హైస్కూల్‌లలో చదువుతున్న విద్యార్థులకు గంగవరం బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రాన్ని విద్యాశాఖ కేటాయించినట్లు ఆయన చెప్పారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మొత్తం 255 మంది విద్యార్థులకు గాను అందరూ పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. వీరిలో 72 మంది బాలురు, 183 మంది బాలికలు ఉన్నారని, స్క్రైబ్స్ కేటగిరీలో ఇద్దరు బాలికలు పరీక్షలు రాస్తున్నారని పేర్కొన్నారు.పరీక్షల నిర్వహణ కోసం మొత్తం 12 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా సాగేందుకు కేంద్రం పరిసరాల్లో సెక్షన్ 144 అమలు చేస్తున్నట్లు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాన్ని సహాయ గిరిజన సంక్షేమ అధికారి కృష్ణమోహన్ సందర్శించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మల్లేశ్వరరావు, ఎస్ఐ వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమర జీవి పొట్టి శ్రీరాములు. రత్న భాస్కర్.



**గోపాలపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 16.** ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం తన ప్రాణాలను ఫణంగా పెట్టిన మహోన్నతమైన వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అని ప్రగతి అసోసియేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సంస్థ కార్యదర్శి, విశ్రాంత ఉపాధ్యాయులు రేవుల గడ్డ రత్న భాస్కర్ కొనియాడారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు పార్డ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. సంస్థ మండల శాఖ అధ్యక్షులు దొడ్డిగర్ల వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల లో రత్న భాస్కర్ మాట్లాడారు. తెలుగువారు ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో ఉన్నప్పుడు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనేవారు అన్నారు. తన జాతి ప్రజలు పడుతున్న సమస్యలను గుర్తించిన శ్రీరాములు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రా సాధనకై నడుం బిగించారన్నారు. ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకై 58 రోజులు కఠోరమైన ఆమరణ నిరాహార దీక్షను చేపట్టి చివరికి అసువులు బాసారన్నారు. ఆయన మరణాంతరం ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన ఆంధ్రుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని కొనియాడారు. యువత దేశభక్తులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. మీరు మనం అనుభవిస్తున్న రాష్ట్రం ఏర్పాటుకు ఎంతోమంది తమ వంతు సహాయ సహకారాలు అందించడం గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ జయంతి వేడుకల్లో సంస్థ ఉపాధ్యక్షులు, విశ్రాంత మిలటరీ అధికారి వింజమూరు సుబ్బారావు, చింతలపూడి శ్రీనివాసరావు, పాముల తిరుపతయ్య,అక్కా బత్తుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


## పదవ తరగతి మొదటి పరీక్ష ప్రశాంతం...



**అడ్డతీగల,పెన్ పవర్, మార్చ్16:** అడ్డతీగలమండలంలో మొదటి రోజు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు మూడు కేంద్రాల్లో ప్రశాంతంగా నిర్వహించడంజరిగినది అని విద్యాశాఖ అధికారి పి. శ్రీనివాసరావు తెలిపారు. మొత్తం విద్యార్థుల 383 గాను 380 విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా ముగ్గురు విద్యార్థులు హాజరు కాలేదని 99 శాతం హాజరు నమోదయిందని ఎంఈఓ తెలిపారు .

మండలంలో పరీక్ష కేంద్రాలను మండల స్పెషల్ ఆఫీసర్ రుద్మాందయ్య మరియు బి.ఎస్ కుమార్ (స్కాడ్) , స్థానిక ఎస్సై వినోద్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. వీటితోపాటు ఓపెన్ పదవ తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని, మండల విద్యాశాఖ అధికారి పి .శ్రీనివాసరావు మరియు బి. వెంకటలక్ష్మి తెలిపారు .

## మండలంలో పర్యటించిన మాజీ మంత్రి వనిత, నాయకులు.





**గోపాలపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 16.** మాజీ మంత్రి తానేటి వనిత, స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సోమవారం గోపాలపురం మండలంలో గ్రామాల్లో పర్యటించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గోపాలపురం యూత్ అధ్యక్షులు ముప్పిడి అనుదీప్ రెడ్డి మాతృమూర్తి జ్యోతి ఇటీవల మృతి చెందారు. నాయకులు వారి ఇంటికి వెళ్లి కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. అలాగే వాదాలకుంట గ్రామానికి చెందిన ములపర్తి చిన్నబాబు మృతిచెందగా కుటుంబీకులను పరామర్శించారు. అనంతరం వెంకటయ్య పాలెం గ్రామానికి చెందిన చెరుకూరి సుబ్బారావు అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబంకుల్ని కలిసి సుబ్బారావుకు సంతాపం తెలిపారు. అనంతరం కచ్చెర్లగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బట్టి నారాయణరావు ఇటీవల గుండెకు సంబంధించిన శాస్త్ర చికిత్స చేయించుకున్నారు అన్న విషయం తెలిసి వనితతో కలిసి నాయకులు వెళ్లి పరామర్శించారు. అలాగే అదే గ్రామానికి చెందినగోపే అజిత్, వేముల సూర్యచంద్ర లు మృతిచెందారు. నాయకులు వారి ఇంటికి వెళ్లి కుటుంబీకులను కలిసి పరామర్శించి ఓదార్చారు తమ సానుభూతి తెలిపారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వెలగా శ్రీరామమూర్తి, ఉండవల్లి సోమశేఖర్, పఠాన్ ఆన్సర్ భాష, ఉప్పలపాటి నాగేశ్వరరావు, జొన్నకూటి మణెమ్మ, సాలి వేణు, కాకులపాటి శ్రీను, గెల్లా శ్రీను, ఎస్.కె వల్లి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేసే వరకు పోరాటం








- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య పిలుపు
- మోదీ కార్మిక ద్రోహి
- మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి రాధాకృష్ణ న్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్,మార్చి 16:** పాలకులు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక లోకానికి అండగా ఏ ఐ టి యు సి ఉంటుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య పిలుపు నిచ్చారు.

స్థానిక సుబ్రహ్మణ్యం మైదానం లో సోమవారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 6 వ మహాసభలు సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తొలుత స్థానిక మున్సిపల్ స్టేడియం నుండి మున్సిపల్ కార్మికులు తాడితోట సెంటర్, బైపాస్ రోడ్డు, దేవీచౌక్, గోకవరం బస్ స్టాండ్ మీదుగా సుబ్రమణ్య మైదానం వరకు కార్మికులు ప్రదర్శన నిర్వహించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మికులు నినాదాలు చేసారు. బహిరంగ సభకు యూనియన్ అధ్యక్షులు అసుల రంగనాయకులు అధ్యక్షత వహించారు. మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి ఎం రాదాకృష్ణన్ మాట్లాడుతూ బడా పారిశ్రామికవేత్తలకు, కార్పొరేట్లకు కార్మికుల శ్రమను దోచి పెట్టేందుకే కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాల రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చిందని విమర్శించారు.

నేడు మున్సిపల్ కార్మికులు ఆత్మగౌరంతో బతుకుతున్నారంటే ఏఐటీయూసీ పోరాట ఫలితంగానే నన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శ జి ఈశ్వరయ్య మాట్లాడుతూ, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఎనిమిది గంటల నుంచి 10 గంటల వరకు పెంచడం కార్మికుల శ్రమశక్తిని దోపిడీ చేయడానికే నన్నారు. ఎన్నికల ముందు ప్రజలకి ఇచ్చిన హామీలు మోడీ,రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. నిత్యవసరుకుల ధరలు పెరిగి సతమతమవుతున్న కార్మికులకు 26 వేల రూపాయల కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు పని ప్రదేశాల్లో భద్రత పరికరాలు ఏర్పాటు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మిక కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలని, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల హక్కులు సాధించేంత వరకు పోరాటం చేస్తామన్నారు.

ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ ఆప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని గద్దెనెక్కిన లోకేష్ బాబు మాట మార్చి ఇప్పుడు ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలని కుట్ర పన్నుతున్నారని ఆయన విమర్శించారు. ఆప్కాస్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ బహిరంగ సభలో ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని రామారావు, ఏఐటీయూసీ నాయకులు ఏసు రత్నం పోరుమామిళ్ల సుబ్బారా యుడు, తులసేంద్ర, నెక్కంటి సుబ్బారావు కిర్ల కృష్ణ రావు తాటిపాక మధు రేఖ భాస్కరావు ఏఐటీయూసీ జాతీయ సమితి సభ్యులు తోకల ప్రసాద్, ఏఐటీయూసీ తూర్పు గోదావరి జిల్లా కన్వీనర్ కె రాంబాబు, యూనియన్ రాష్ట్ర నేతలు కోటి దాస్ , రాజేష్ గౌడ్ కె మల్లేశ్వరరావు సత్యనారాయణ, దొరస్వామి, భజంత్రీ శ్రీనువాస్, కామేష్, జిల్లా నాయకులు రెడ్డి రమణ, అల్లం వెంకటేశ్వరావు, డి దుర్గమ్మ, కాకి శారాధ తదితరులు పాల్గొన్నారు

## అమ్మవారి వైభవం అనిర్వచనీయం:ఎమ్మెల్యే బొలిశెట్టి.






**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మార్చి 16.** శ్రీశ్రీశ్రీబలుసులమ్మ అమ్మ వారి జాతర మహోత్సవం అత్యంత వైభవోపేతంగా, అనిర్వచనీయంగా జరుగుతుందని శాసనసభ్యులు,రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.

స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలో బాశంశెట్టి రామ తులసి ఆధ్వర్యంలో సోమవారం తాడేపల్లిగూడెం గ్రామ దేవత బలుసులమ్మ అమ్మవారి గరగల ఊరేగింపు లో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని మహిళా మణులందరూ అందరూ అమ్మవారి జాతరలో అత్యంత భక్తి శ్రద్ధలతో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. గరగల ఊరేగింపు అనంతరం బలుసులమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో జన సైనికులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పుల్ల బాబి, పాలూరి వెంకటేశ్వరరావు, నల్లగంచి రాంబాబు, పసల కొండ, తదితరులు పాల్గొన్నారు

## తుప్పల్లో బిఎస్ఎన్ఎల్ టవర్, ఆఫీసు

### పట్టించుకోని బిఎస్ఎన్ఎల్ అధికారులు



**వై రామవరం, పెన్ పవర్, మార్చి 16** : మండల కేంద్రంలో ఉన్న బిఎస్ఎన్ఎల్ టవర్, ఆఫీసు బిల్డింగు తుప్పల్లో ఉండి నిరాదరణకు గురి అవుతుందని వినియోగదారుల ఆరోపిస్తున్నారు.

మండల కేంద్రంలో మొట్టమొదటిగా నిర్మించిన బిఎస్ఎన్ఎల్ టవర్, నేడు సక్రమమైన సేవలు అందించడంలో పూర్తిగా విఫలం అవుతుందని అంటున్నారు. నూటికి 60 శాతం పైనే బిఎస్ఎన్ఎల్ వినియోగదారులు ఉన్నారని సకాలంలో సేవలు అందించకపోవడంతో జియో,ఎయిర్టెల్ సర్వీస్ లకు షిఫ్ట్ అయ్యారని అంటున్నారు. తరచూ బిఎస్ఎన్ఎల్ సిగ్నల్స్ లో ప్రాబ్లం కారణంగా ప్రభుత్వ సర్వీసులు కూడా అంతరాయం కలుగుతుందని అంటున్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయాలలో బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ లు ఉన్నాయని, సకాలంలో సర్వీసులు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అంటున్నారు. మండల కేంద్రంలో ఉన్న బిఎస్ఎన్ఎల్ టవర్ నిర్వహణ కోసం ఆఫీస్ రూమ్ ఉందని, కొన్ని సంవత్సరాలుగా నిర్వహణ బాధ్యతలు ఎవరు చూడడం లేదని అంటున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి బిఎస్ఎన్ఎల్ సేవలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుచున్నారు.

# గిరిజన గ్రామాల్లో క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం కృషి. జగదీశ్వరి.






**పోలవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 16.**ఏజెన్సీలోని గిరిజన గ్రామాల్లో క్రీడల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నదని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ నిర్వాహకురాలు కొవ్వాసు జగదీశ్వరి విజయ్ దంపతులు అన్నారు. ఏజెన్సీలో భాగమైన అల్లూరు సీతారామరాజు జిల్లాలోని ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో టాలెంట్ హంట్ ట్రైబల్ ప్లేయర్స్ అనే కార్యక్రమాన్ని జగదీశ్వరి సోమవారం ప్రారంభించారు. రెండు రోజులపాటు జరగనున్న ఈ క్రీడా పోటీలను ఉద్దేశించి జగదీశ్వరి మాట్లాడారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడల పై దృష్టి పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆటలు ఆడడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయని గుర్తు చేశారు. క్రీడలుశారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగించడంతోపాటు ఆరోగ్యంగా శక్తివంతంగా ఉంటారన్నారు. క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారు కు మంచి గుర్తింపు లభిస్తుంది అన్నారు. రాష్ట్ర, జాతీయ, స్థాయిలో నిర్వహించిన క్రీడల్లో రాణించిన ఎంతోమంది యువకులు క్రీడా కోటాలో మంచి ఉద్యోగాలు పొంది ఉన్నతమైన స్థితిలో ఉన్నారని గుర్తు చేశారు. యువ క్రీడాకారులు అటువంటి వారిని ఆదర్శంగా తీసుకుని క్రీడల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్రీడాకారులు మార్చ్ ఫస్ట్ నిర్వహించి జగదీశ్వరికి గౌరవ వందనం చేసి సగర్వంగా వేదిక వద్దకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా డి ఎస్ డి ఓ అజీజ్, రాష్ట్ర క్రీడ అధికారి రమణ, అల్లూరి జిల్లా డీఎస్ డి ఓ జగన్మోహన్, క్రీడా శిక్షణాధికారులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మంగారావును పరామర్శించిన ఎంపీపీ తదితరులు.



**గోపాలపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 16.** మండలంలోని వెదుళ్లకుంట గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు యంట్ర ప్రగడ మంగారావు పితృమూర్తి జగ్గారావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వివాదారహితుడుగా పేరుగాంచిన ఆయన మృతి విషయం తెలుసుకున్న నాయకులు మంగారావు గృహానికి వెళ్లి ఆయన కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. జగ్గారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి సభ్యులు ఉండవల్లి సుభాష్ చంద్రబోస్, టిడిపి సీనియర్ నాయకులు ఈలి శరత్ బాబు, కుందుల నారాయణరావు తదితరులు ఉన్నారు.

## జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తో శాసనసభ్యులు బత్తుల భేటీ



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 16** రాజానగరం నియోజకవర్గంలో రహదారులు, తాగునీరు, సాగునీరు, భూసేకరణ వంటి పలు సమస్యలపై చర్యలు కోరుతూ ఇప్పటికే ప్రభుత్వానికి నివేదికలు అందించానని, ఈ సమస్యల పై ప్రతిపాదనలు వేగవంతం చేయాలని శాసనసభ్యులు బత్తుల బలరామ కృష్ణ కలెక్టర్ కు వినతిపత్రాలు సమర్పించారు.మధురపూడి రోడ్ల నిర్మాణానికి 72 సెంట్ల భూసేకరణ కొరకు, కోరుకొండ లక్ష్మీనరసిం హస్వామి దేవాలయ ఇనాం భూముల సమస్య, పురుషోత్తపట్నం లిఫ్ట్ ఇరిగేషన్ భూసేకరణకు పెండింగ్ పరిహారం, శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయా న్ని టిటిడి దత్తతకు దేవస్థానం రహదారి విస్తరణ ప్రతిపాదనలు రూపొందించా లన్నారు.శ్రీరంగపట్నం బురద కాలువ సమస్యకు శాశ్వతపరిష్కా రంగాడరాడలో పుష్కర కాలువపై వంతెన నిర్మాణం, కనుపూరులో లిఫ్ట్ ఇరిగేషన్ పథకం మంజూరు, వేసవిలో తాగునీటి సమస్య పరిష్కారానికి ,సత్యసాయి తాగునీటి పథకానికి శాశ్వత పరిష్కారం, కోరారు.పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం రైతులకు నిర్ణయించిన పరిహారం ఆరు శాతం వడ్డీతో చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

పై విషయాలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ శ్రీమతి కీర్తి చేకూరి త్వరితగతిన సమస్యలు పరిష్కరిస్తానని, నిధులు విడుదల చేస్తామని తెలియజేసారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి వార్షిక పరీక్షలు.

**గోపాలపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 16.** ఈ ఏడాది పదో తరగతి వార్షిక పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. గోపాలపురం నియోజకవర్గ వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలకు 3158 మంది విద్యార్థులు హాజరవునున్నట్లు అధికారులు తెలిపారు. ఇందుకు సంబంధించి 14 పరీక్ష కేంద్రాలను విద్యాసాగర్ అధికారులు ఏర్పాటు చేశారు. గోపాలపురం మండలంలో రాజం పాలెం, దొండపూడి, వేళ్ళ చింతల గూడెం, గోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాలలో870 మంది విద్యార్థులు పరీక్షలు రాయవలసి ఉంది. దేవరపల్లి మండలంలో చెన్నై గూడెం, యర్న గూడెం, దేవరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతో పాటు భాష్యం, శ్రీ చైతన్య ప్రైవేటు పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలలో 10 56 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవలసి ఉంది. అలాగే నల్లజర్ల మండలంలో పోత వరం, నల్లజర్ల, అనంతపల్లి, దూబ చర్ల, లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతో పాటు సెయింట్ క్లారిటీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా 12 32 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరంతా మొదటిరోజు సోమవారం పరీక్షలు రాశారు.

# పదవ తరగతి పరీక్షలు మండలంలో మూడు కేంద్రాలలో ప్రారంభం..



**కూనవరం,పెన్ పవర్,మార్చి 16.**పదవ తరగతి పరీక్షలు మండలంలో మూడు పరీక్ష కేంద్రాలలో పగడ్బందీగా ప్రారంభించామని ఎంఈవో లక్ష్మణరావు తెలిపారు. కూనవరం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 116మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 114మంది హాజరయ్యారు.కూనవరం పరీక్ష కేంద్రానికి స్పెషల్ ఆఫీసర్ గా అగ్రికల్చర్ అధికారి సిహెచ్ దేవి పర్యవేక్షణలో జరిగాయి. ఏపిటిడబ్ల్యూఆర్ఎస్ కోతులగుట్ట పరీక్షా కేంద్రం నందు 118మందికి 117 మంది విద్యార్థులు హాజరు కాగా స్పెషల్ ఆఫీసర్ సిడిపిఓ వి మల్లికా ఆధ్వర్యంలో జరిగాయి. ఏజిహెచ్ నరసింగపేట సెంటర్ నందు 123మంది పరీక్షకు హాజరు కావలసి ఉండగా 121మంది హాజరు కావడం జరిగింది. నర్సంపేట సెంటర్ కి స్పెషల్ ఆఫీసర్ సిడిపిఓ విజయలక్ష్మి పర్యవేక్షణలో నిర్వహించారు. మూడు పరీక్ష కేంద్రాలలో 357 మంది విద్యార్థినీ,విద్యార్థులు పరీక్ష రాయవలసి ఉండగా 352 మంది పరీక్షకు హాజరయ్యారని ఎంఈఓ లక్ష్మణరావు తెలిపారు. మొదటిరోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఆయన అన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు 125 వ జయంతి వేడుకలు..




కోరుకొండ ఆర్యవైశ్య సభ్యులు ఘన నివాళి..

**కోరుకొండ, పెన్ పవర్, మార్చ్ 16:** కోరుకొండ బస్టాండ్ సమీపము వద్ద ఆర్యవైశ్య సభ్యులు పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. సోమవారం ఉదయం పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు కోరుకొండ మండల ఆర్యవైశ్య అధ్యక్షులు ఓలేటి సూర్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి సభ్యులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు విగ్రహాలు ప్రతి గ్రామంలో ఉండాలని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బొండాడ మధు,మండల సెక్రెటరీ కప్పల స్వామి, స్వామి శ్రీనివాస్, వాపచర్ల రామకృష్ణ, కటకం పెరుమాళ్, చప్పర్ల శ్రీను, ఓలేటి సుమంత్, చక్కా నరసింహారావు, మండవిల్లి వెంకట నాగరాజు, పాబోలు బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి



**కూనవరం,పెన్ పవర్,మార్చి 16.**తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆనాడు పొట్టి శ్రీరాములు అకుంఠిత దీక్ష పట్టుదల ప్రాణ త్యాగం వలనే మనకు ఆంధ్రరాష్ట్రం వచ్చిందని ఆయన జయంతి రోజున ఎంపీపీ పాయం రంగమ్మ అన్నారు.అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకను మండల పరిషత్ కార్యాలయం నందు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఎంపీపీఎస్ టేకులబోరు స్కూల్ విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు, ఎంపీడీవో ఆశీర్వాదం,డిప్యూటి ఎంపీడీవో జగన్నాథ రావు, ఎంవివిఎస్ ప్రసాద్,ఎంపీపీఎస్ టేకులబోరు పాఠశాల ప్రదానోపాధ్యాయులు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసు "పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం" లో 40 ఫిర్యాదులు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్,మార్చి 16 :**రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం", (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని సోమవారం తూర్పుగోదావరి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డి. నరసింహ కిషోర్ నిర్వహించారు. జిల్లా నలుమూలల ప్రజల నుంచి వివిధ రకాల అర్జీలను స్వీకరించి సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో న్యాయం చేయవలసినదిగా ఉత్తర్వులు ఇచారు. పోలీసు "పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం" కార్యక్రమానికి 40 ఫిర్యాదులు రాగా, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్ కేసులు, కొట్లాట కేసులు ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించారు.

## పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులు.

- ఎంపీపీ సత్యనారాయణ.



**గోపాలపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 16.** ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం తన ప్రాణాలను అర్పించిన మహోన్నతమైన వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అని గోపాలపురం ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ కొనియాడారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి జి రాజ్ మనోహర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడారు. తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి చివరికి పొట్టి శ్రీరాములు సాధించారని అన్నారు. ఆయన మరణం ఏర్పడిన ఆంధ్ర రాష్ట్రాన్ని మనము అనుభవిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ఏర్పాటు కోసం అశువులు బాసిన పొట్టి శ్రీరాములు శిరస్మరణీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# బలరామకృష్ణ భాష మార్చుకో...

- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం మాజీ రీజినల్ కోఆర్డినేటర్ జక్కంపూడి గణేష్ వార్నింగ్..
- అమ్మ అబ్బలు జోలికి వస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరిక
- లక్కీడ్రా లో లాటరీలో నెగ్గిన ఎమ్మెల్యే వి నువ్వు..
- నువ్వు అవినీతిపరుడు కాదని నీ మిత్రపక్ష నేతలైన బొడ్డు, పురందరేశ్వరలతో ప్రమాణం చేయించు



**కోరుకొండ, పెన్ పవర్, మార్చ్ 16:**అమ్మ అబ్బలు అంటూ ఏక వచనంతో చని పోయి న నా తండ్రి విషయం కానీ, నా తల్లి గురించిగానీ దిగ జారుడు ఆరోపణలు చేస్తే ఉపేక్షించబోనన్న విషయం గుర్తుంచుకోవాలని ఎమ్మె ల్యే బత్తుల బలరామకృష్ణ ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రీజనల్ కోఆర్డినేటర్ జక్కం పూడి గణేష్ హెచ్చరిం చారు.కోరుకొండ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ఒక ఎమ్మెల్యే అంటే ఎలా ఉండాలో మా కుటుంబం చూపిస్తే, ఎమ్మెల్యే అంటే ఎలా ఉండకూడదో చూపిం చిన ఘనత బత్తులకే దక్కు తుందన్నారు.

విపత్తు వచ్చి భారీ వృక్షాలన్నీ నేల కూలితే గడ్డి మొక్కలు నిలబడి ఉండ వచ్చు. కాస్త ఎండ కాస్తే వాలిపోతాయి.అని గడ్డి మొక్కలు చందంగా ఎమ్మెల్యే తీరు ఉందని ఎద్దేవా చేశారు. ఒక థర్డ్ గ్రేడ్ పర్సన్ ఎన్ను కోబడితే మాట తీరు, ప్రవర్తన ఎంత దిగజారుడు గా ఉంటాయో నిరూపించు కున్నావని విమర్శించారు.లక్కీ డ్రా ద్వారా గెలిచిన ఎమ్మెల్యే నువ్వు జక్కంపూడి రాజా గురించి మాట్లాడే స్థాయినిది కాద న్నారు.

మాటలతో యుద్ధం చేయాలంటే మాటలతో చేస్తాం కత్తులతో చేయా లంటే కత్తులతో చేస్తానికి సిద్ధమేనని అన్నారు. నీకు గొడవలే కావాలనుకుంటే ఏ సెంటర్ అయినా రెడీ అంటూ సవాల్ విసిరారు.అమ్మ అబ్బా అంటూ మాట్లాడే ముందు ఎవరితో మాట్లాడుతున్నావో తెలు సుకుని మాట్లాడాలన్నారు. మా కుటుంబం 40 ఏళ్ల రాజకీయ నేపథ్యంలో చని పోయిన నా తండ్రి విష యంలో గానీ తల్లి విషయం లో గానీ ఏక వచనంతో మాట్లాడిన వ్యక్తి ఇతనే నన్నారు. మళ్లీ ఇటువంటి దిగజారుడు వ్యాఖ్యలు పునరావృతం అయితే ఇంటికెళ్లి గొడవ చేయడా నికి అయినా తాను సిద్ధం గా ఉన్నానని ప్రకటించారు.నీ భార్య మా పార్టీ గుర్తుపై ఎంపీటీసీ గా గెలిచి, రాజీనామా డ్రామాలు ఆడి హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చు కు న్న చరిత్ర నీది అంటూ ఎద్దే వా చేశారు.అమ్మ అబ్బా అంటే ఊరుకునేది లేదని, కుటుంబ సభ్యులపై దిగజారుడు వ్యాఖ్యలు చేస్తే ఇంటికెళ్లి గొడవ పడడానికైనా సిద్ధమేనంటూ గణేష్ ప్రకటించారు.

# రైతులఖాతాల్లో పిఎం కిసాన్,అన్నదాతనగదు జమ

**టిడిపిపార్టీ మండల నాయకులు,మండలరైతులు**



**వి.ఆర్.పురం పెన్.పవర్.మార్చి.15:**మండలంలోని ఉమ్మడివరం గ్రామంలో సోమవారం కూటమి పార్టీ నాయకులు ఆద్వర్యంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని నిర్వహించి,రైతుల ఖాతాల్లో పిఎం కిసాన్ అన్నదాత సుఖీభవ నగదును వ్యవసాయ రైతుల ఖాతాల్లో జమచేయడం జరుగుతుందని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తూ ముందుకు నడుస్తుదని,మండల అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, అన్నారు.సందర్భంగా టిడిపి నాయకులు రైతులతో మాట్లాడారు.ప్రభుత్వం మొత్తం 20,000 రూపాయలు అన్నదాత అకౌంట్లో జమ చేసి రైతుకుపెద్దపీట వేసిందని నాయకులు పేరొన్నారు.పీఎం కిసాన్ క్రింద మూడు దఫా లుగా ఆరువేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం వాట క్రింద 14వేల రూ తో మొత్తం కలిపి 20,000 జమ చేయడం జరిగిందని,కూటమి నాయకులు తెలిపారు .ఈ కార్యక్ర మంలో సీనియర్ నాయకులు బీరక సూర్య ప్రకాష్,బిజెపి నాయకులు సోడిభాను, సంబంధిత అధికారులు మండల రైతులు తదితరులు పాల్గొన్నారు

## ఏలేశ్వరంలో ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు.



**ఏలేశ్వరం, పెన్ పవర్, మార్చి 16:** అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలను పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. నగర పంచాయతీ కార్యాలయం దగ్గర ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఉభయగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ గొల్లపూడి త్రిమూర్తులు,ఏలేశ్వరం మండలం ఆర్యవైశ్య అధ్యక్షుడు,సిహెచ్సి చైర్మన్ వాగు రాజేష్ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125 జయంతి వేడుకలు నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి సీనియర్ నాయకులు కౌన్సిలర్ అలమండ చలమయ్య, యువ నాయకులు బోదిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి హాజరయ్యారు.ముందుగా విగ్రహానికి పాలాభిషేకం చేసి,పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రానికి చేసిన సేవలు మరుగులేనివని,58 రోజుల అమర నిరాహార దీక్ష చేసి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి అని,తెలుగుజాతి గర్వించదగ్గ వ్యక్తి అని కొనియాడారు.అలాగే కూటమి ప్రభుత్వం అమరావతిలో పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.పెనుగొండ ఊరు పేరును వాసవి పెనుగొండ గా మార్చిన ఘనత కూటమి ప్రభుత్వానిది అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎండగుండి నాగబాబు,మామిడి లలిత, రుచి రమేష్,కోణాల వెంకటరమణ,రాయుడు చిన్న,ఆర్యవైశ్యులు వాగు గున్నంరాజు,మట్టే సుబ్బారావు,శరణ్య శ్రీను,ప్రగళ్లపాటి పెదబాబు,ఎల్లంపల్లి దత్తుడు,రాతికింద సతీష్,వి. కామేష్,ఏ శ్రీను,ఊర నానాజీ,వాగు బద్రిష్,పి.కామేష్,మణికంఠ,పి. సురేష్,వాగు రమేష్,నరసింహ,బలరాం,వినోద్,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శెట్టిబలిజ జాతిపిత దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని అధికారికంగా నిర్వహించాలి



**కొత్తపేట,పెన్ పవర్, మార్చి 16:** శెట్టిబలిజ జాతిపిత కీర్తిశేషులు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కొత్తపేట యువ శెట్టిబలిజ సంఘం నాయకులు డిమాండ్ చేశారు.సోమవారం కొత్తపేట ఆర్ఎస్ బీసీ కన్వెన్షన్ హాల్లో యువశెట్టిబలిజ సంఘం ఆత్మీయసమావేశం సంఘ అధ్యక్షుడు శీలం కొండబాబు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,ఈ నెల 23న జరగనున్న దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారిక కార్యక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.శెట్టిబలిజ సమాజ అభ్యున్నతికి దొమ్మేటి వెంకటరెడ్డి చేసిన సేవలు అపారమని,ఆయన ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకమని నాయకులు పేర్కొన్నారు.సమాజంలో విద్య,ఐక్యత,సామాజిక చైతన్యం పెంపొందించేందుకు ఆయన కృషి చేశారని కొనియాడారు.ఇటీవల ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని అధికారికంగా నిర్వహించాలని కోరిన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్,శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు,పొలిట్‌బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, పితాని సత్యనారాయణలకు సమావేశంలో పాల్గొన్న నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘఅధ్యక్షుడు శీలం కొండబాబు,గౌరవ అధ్యక్షులు యనమదల శ్రీనివాస్,బొక్కా ప్రసాద్, గౌరవ సలహాదారులు ముషిని వెంకటరమణ,ఉపాధ్యక్షుడు జోగి మురళీ,కార్యదర్శి రాయుడు కార్తీక్,కొత్తపేట బీసీ చైతన్య వేదిక అధ్యక్షుడు కడలి పార్థసారధి,కొత్తపేట మండల టీడీపీ కార్యదర్శి కడలి బీమా,మామిడి శెట్టి బాలాజీ, కముజు తాతాజీ,రాయుడు బాబీ,జోగి గని రాజు,కొప్పిశెట్టి శ్రీరామ్,కుడుపూడి నాగు,జె.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


## యాక్సిడెంట్ల నివారణకు (రెడ్ స్పాట్) జంక్షన్లను గుర్తించిన పోలీస్ ఉన్నతాధికారులు.



**ఏలేశ్వరం, పెన్ పవర్, మార్చి 16:** మండలంలోని జాతీయ రహదారిపై యాక్సిడెంట్లు నివారణకు రెడ్ స్పాట్ జంక్షన్లను ఏలేశ్వరం ఎస్సై ఎన్ రామలింగేశ్వరరావు సమక్షంలో జిల్లా అడిషనల్ ఎస్పీ (ఏ ఆర్) ఎం జె వి భాస్కరరావు, డీఎస్పీ కే సత్యనారాయణ లు సోమవారం పరిశీలించారు.

ఏలేశ్వరం మండలం పేరవరం జంక్షన్, చిన్నింపేట జంక్షన్ వద్ద జాతీయ రహదారిని పరిశీలించారు. ఈ రెండు రహదారి ప్రాంతాలను సమస్యాత్మక ప్రాంతాలుగా పోలీసుల ఉన్నతాధికారులు గుర్తించారు. ఈ జంక్షన్ల లో తరచూ జరుగుతున్న యాక్సిడెంట్లు నివారణకు తగిన చర్యలు తీసుకోనున్నట్లు వారు తెలిపారు.

## జగ్గంపేటలో అంగరంగ వైభవంగా శ్రీ గంగమ్మ తల్లి గావు సంబరం



**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 13:** జగ్గంపేటలో వైభోగుల వారి ఆడపడుచు శ్రీ గంగమ్మ తల్లి గావు సంబరం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళల నైవేద్యాలతో యాదవుల సాంప్రదాయ కళలు తప్పిడి గుళ్ళు ఆట ద్వారా పలు గ్రామాల నుంచి హాజరైన కళాకారులు అత్యంత వైభవంగా అమ్మవారికి నీరాజనాలు పలికారు. జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తి, నియోజవర్గ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వేములకొండ జోగారావు తదితరులు సంబరానికి హాజరయ్యారు. వారికి పూలదండలతో ఆలయ కమిటీ పెద్దలు వైభోగుల, పెద్ద గొల్ల అప్పారావు, వైబోగుల నారాయణమూర్తి, వైభోగుల వీరపండు, వైభోగుల సత్తిబాబు, వైబోగుల గంగరాజు స్వాగతం పలికారు. 80 మేకపోతులను నైవేద్యంగా పెట్టి సుమారు 7వేల మందికి మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ వైభోగుల కొండబాబు యాదవ్, వైభోగుల శ్రీనివాస యాదవ్ జగ్గంపేట శ్రీకృష్ణ యాదవ్ సంఘం అధ్యక్షులు మొరుకుర్తి రాజు యాదవ్, వైభోగుల వీరపండు, వైభోగుల సతీష్, వైభోగుల వీరబాబు అధిక సంఖ్యలో యాదవ్ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## రైతన్న మీకోసం వారోత్సవంలో ఇంటింటికి కరపత్రాలు



**అంబాజీపేట, పెన్ పవర్, మార్చి 16:**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతున్న మీకోసం కార్యక్రమం లో రైతులు అధిగుబడులు సాధించేందుకు రైతులకు వివరించేందుకు కార్యక్రమం చేపట్టిందనిముఖ్య అతిథిగా పాల్గొన్న పి గన్నవరం తెలుగుదేశం పార్టీ కో కన్వీనర్ దాసరి వి వి సత్యనారాయణ అన్నారు.

భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ . ప్రవేశపెట్టిన రైతన్న మీకోసం వారోత్సవ కార్యక్రమం మండలం పుల్లేటికుర్రు గ్రామంలో సోమవారం నిర్వహించారు. గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పబ్బినీడి రాంబాబు దొమ్మేటి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో రైతన్న మీకోసం వారోత్సవ కార్యక్రమం పుల్లేటి కుర్రు గ్రామంలో ప్రతి రైతు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీచేసి వ్యవసాయంలో రైతులకు అధిక దిగుబడి వచ్చేలా ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సి సెల్ కార్యనిర్వాహన కార్యదర్శి పెదపూడి శ్రీనివాసరావు, బూత్ కన్వీనర్స్ చుట్టూరి హరికృష్ణ దైవపు నందయ్య. మర్రి రామకృష్ణ కోట మురళి, కొట్టుం శీను, అతికెల రామలింగేశ్వర రావు, బొక్క ధర్మారావు, కత్తుల వరాల బాబు, కత్తుల ఆనందరావు, ఉప్పలగుప్తం సురేష్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి



**గండేపల్లి,పెన్ పవర్,మార్చి,16:**మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు125వ జయంతి వేడుకలను పురస్కరించుకుని స్థానిక ఎంపీపీ సిహెచ్, దొరబాబు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పించారు. ఈయన వెంట ఎం రామకృష్ణ, ఎంపీడీవో హరికృష్ణ హత్య రెడ్డి, అడ్మిస్ట్రేటివ్ ఆఫీసర్, కార్యాలయ సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రైతన్న సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**సీతానగరం, పెన్ పవర్, మార్చి 16:** రైతన్నల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాజానగరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి అన్నారు సీతానగరం మండలంలోని కూనవరం గ్రామంలో రైతన్న మీకోసం మరియు అన్నదాత సుఖీభవ మూడో విడత కార్యక్రమాన్ని డోర్ టు డోర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తుందని వాటిని రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనతరం అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా రైతన్నల ఇంటికి వెళ్లి కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు గెడ్డం తిమ్మారావు, సింగవరం గ్రామ సర్పంచ్ సంగన చిన పోసియ్య, సోషల్ మీడియా కన్వీనర్ పుక్కల శ్రీనివాస్, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125వజయంతి




**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 16:** జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ డి.చెన్నారావు ఆధ్వర్యంలో చరిత్ర విభాగం అధ్యాపకులు రాయుడు శ్రీను అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ప్రిన్సిపాల్ చెన్నారావు, ఆధ్యాపకులు, విద్యార్థులు పుష్పాంజలి ఘటించారు. అనంతరం ప్రిన్సిపాల్ చెన్నారావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలు మరియు వారి గొప్పతనం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సిహెచ్ బాలరాజు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతన్నా మీకోసం కార్యక్రమం



**అంబాజీపేట, పెన్ పవర్, మార్చి 16:** మాచవరం గ్రామము లో డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ డైరెక్టర్ పత్తి దత్తుడు రైతన్న మీకోసం అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రోసెసింగ్ మొదలైన అంశములపై గ్రామ రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ డైరెక్టర్ పత్తి దత్తుడు స్వగృహము నందు రైతులందరికీ రైతన్నా మీకోసం కార్యక్రమం కోసం అవగాహన కల్పించి ఇంటి ఇంటి కీ వెళ్లి కరపత్రాలు అందిస్తూ.... ప్రభుత్వం రైతులకు ప్రవేశపెట్టిన వివిధ పథకాలను రైతన్న మీకోసం లో భాగంగా వివిధ అంశాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో లో మాచవరం సర్పంచ్ నాగాబాత్తుల శాంతకుమారి సుబ్బారావు, మండల వ్యవసాయఅధికారి కె. ధర్మప్రసాద్, రైతులు కొర్లపాటి రాజా, అరిగెల యేసు, మద్దాల బాబులు, పరసా సత్తిబాబు, వీరా నాగబాబు, పత్తి శివ, కొర్లపాటి చంటి, పరసా రాముడు, బొగడ సత్తిబాబు, అత్తిలి వెంకటేశ్వరరావు, బొగడ రాముడు, కంటంశెట్టి నాగబాబు, వి. చిన్న, పత్తి చంటి, ఏ ఇఓ పి.జబీజ్ విహెచ్ ఏ పి. సుధాకుమారి పాల్గొన్నారు.